# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 11-11-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:307 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## ఐపీఎల్‌కు డుప్లెసిస్ గుడ్ బై

దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్, స్టార్ బ్యాటర్ ఫాఫ్ డుప్లెసిస్ ఐపీఎల్ అభిమానులకు షాకిచ్చాడు. ఐపీఎల్ 2026 సీజన్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాడు. వచ్చే నెలలో జరగనున్న మినీ వేలంలో తన పేరును నమోదు చేసుకోవడం లేదని స్పష్టం చేశాడు. ఈ ఏడాది పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్)లో ఓ కొత్త సవాలును స్వీకరించనున్నట్లు ప్రకటించాడు.



### 2047 నాటికి లక్ష మెగావాట్ల

# విద్యుత్ అవసరం

- కాంగ్రెస్ వచ్చాక 10 శాతం డిమాండ్
- కాంగ్రెస్ వచ్చాక డిమాండ్ పెరిగింది
- ఎనర్జీ వినియోగంలో భారత్ ఆరోస్థానం
- విద్యుత్ అవసరాలకు 'పవర్ ఫుల్ ప్లాన్'
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్,నవంబర్29, (నిజం చెపుతాం)**

విద్యుత్ అవసరాలు తీర్చేందుకు పవర్ ఫుల్ ప్రణాళికలు తయారు చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. స్పష్టమైన అవగాహనతో విద్యుత్ రంగంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. 2047 వరకు 3 ట్రిలియన్ డాలర్ల ఎకనామీగా చేరాలని తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి, కేబినెట్ సహచరులు కలిసి నిర్ణయం తీసుకున్నామని వివరించారు. మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా చేరడానికి పెట్టుబడులు రావాలన్నారు.తెలంగాణను ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఉత్పత్తి రంగాలు అభివృద్ధి చెందితేనే ఆశించిన స్థాయిలో ఎకానమీ ఉంటుందని సూచించారు. పదేళ్లుగా రాష్ట్రంలో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 10 శాతం విద్యుత్ డిమాండ్ పెరిగిందని స్పష్టం చేశారు. 2047 నాటికి మూడు ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందని పునరుద్ఘాటించారు. ఆ దిశగా విద్యుత్ తయారు చేసుకోవాలని ప్రణాళికలు చేస్తున్నామని తెలిపారు. ఎనర్జీ వినియోగంలో భారత్ ఆరో స్థానంలో ఉందని భట్టి విక్రమార్క సూచించారు.



### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన

# శుభలేఖ సుధాకర్

- ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆహ్వానం
- రవీంద్ర భారతి ఆవరణలో విగ్రహావిష్కరణ
- విగ్రహ ఏర్పాటుకు అనుమతించినందుకు కృతజ్ఞతలు తెలిపిన సుధాకర్

**హైదరాబాద్,నవంబర్29,(నిజం చెపుతాం)**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ సినీ నటుడు శుభలేఖ సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. డిసెంబర్ 15న రవీంద్ర భారతి ఆవరణలో దివంగత ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయాల్సిందిగా ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. రవీంద్ర భారతి ఆవరణలో విగ్రహ ఏర్పాటుకు అనుమతించినందుకు ఎస్పీ బాలు కుటుంబం తరపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.




### అంచనాలను మించి దూసుకెళ్లిన

# భారత ఆర్థిక వ్యవస్థ

- రెండో త్రైమాసికంలో 8.2 శాతంగా జీడీపీ వృద్ధి నమోదు
- గడిచిన ఆరు త్రైమాసికాల్లో ఇదే అత్యధిక వృద్ధి రేటు
- చైనాను అధిగమించి వేగంగా ఎదుగుతున్న భారత ఆర్థిక వ్యవస్థ

**న్యూఢిల్లీ,నవంబర్29,(నిజం చెపు్తాం)**

భారత ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి అద్భుతమైన పనితీరు కనబరిచింది. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో (జులై-సెప్టెంబర్) స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి రేటు 8.2 శాతంగా నమోదైంది. గడిచిన ఆరు త్రైమాసికాల్లో ఇదే అత్యధిక వృద్ధి కావడం గమనార్హం. వస్తు తయారీ, సేవల రంగాలు బలమైన పనితీరు కనబరచడం ఈ వృద్ధికి ప్రధాన కారణంగా నిలిచింది.



### బీహార్ ఓటమికి నేను కూడా

# బాధ్యుడినే

- బీహార్ ఓటమికి తనది కూడా సమాన బాధ్యత అని చెప్పిన రాహుల్ గాంధీ
- ఎన్నికల ఓటరు జాబితా సవరణలో ఓట్ల దొంగతనం జరిగిందని ఆరోపణ

**న్యూఢీల్లీ,నవంబర్29,(నిజం చెపుతాం)**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయంపై కాంగ్రెస్ పార్టీలో అంతర్మథనం మొదలైంది. ఈ ఓటమికి రాష్ట్ర నాయకత్వంతో పాటు తాను కూడా సమాన బాధ్యత వహిస్తానని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

### వరంగల్ విమానాశ్రయ పనులు

# వేగవంతం చేయాలి

- వరంగల్ రైల్వే స్టేషన్‌లో చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించిన కిషన్ రెడ్డి
- భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కిషన్ రెడ్డి
- హైదరాబాద్ నుంచి వరంగల్‌కు వందే భారత్ రైల్లో ప్రయాణించిన కేంద్రమంత్రి



**హైదరాబాద్,నవంబర్29, (నిజం చెపుతాం)**

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ నుండి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణించి వరంగల్ చేరుకున్నారు. వరంగల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. అనంతరం రైల్వే స్టేషన్ క్యాంటీన్‌లో 'చాయ్ పే' చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. వరంగల్ నగరంలోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు.నగరంలో పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన అనంతరం కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.



### హైదరాబాద్‌లో భారీ

# సైబర్ మోసం

- ఏకంగా రూ. 14 కోట్లు పోగొట్టుకున్న వైద్యుడు
- రాష్ట్రంలోనే అతిపెద్ద వ్యక్తిగత సైబర్ మోసంగా గుర్తింపు

ఆన్‌లైన్ పెట్టుబడుల పేరుతో జరుగుతున్న మోసాలు ఏ స్థాయిలో ఉన్నాయో చాటిచెప్పే సంచలన ఉదంతం హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చింది. నకిలీ షేర్ ట్రేడింగ్‌ను నమ్మి ఓ వైద్యుడు ఏకంగా రూ. 14.61 కోట్లు పోగొట్టుకున్నారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఒకే సైబర్ మోసంలో ఓ వ్యక్తి ఇంత భారీ మొత్తంలో నష్టపోవడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.

# శ్రీలంకలో

## 'దిత్వా' తుపాను బీభత్సం

- భారీ వర్షాలు, వరదలకు 123 మంది మృతి.. 130 మంది గల్లంతు
- 44 వేల మందికి పైగా నిరాశ్రయులు.. కొనసాగుతున్న సహాయక చర్యలు



శ్రీలంకను 'దిత్వా' తుపాను అతలాకుతలం చేసింది. ఈ తుపాను కారణంగా సంభవించిన భారీ వర్షాలు, వరదలతో ఇప్పటివరకు 123 మంది మరణించగా, మరో 130 మంది గల్లంతయ్యారని విపత్తు నిర్వహణ కేంద్రం వెల్లడించింది. వారం రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల ఇళ్లు ధ్వంసం కావడంతో సుమారు 43,995 మందిని ప్రభుత్వ పునరావాస కేంద్రాలకు తరలించినట్టు డీఎంసీ డైరెక్టర్ జనరల్ సంపత్ కొటువెగోడ తెలిపారు.

### కాళేశ్వరం కాంగ్రెస్‌కు శాపం..

# తెలంగాణకు వరం

- తెలంగాణకు కాంగ్రెస్ విలన్
- కేసీఆర్ దీక్ష స్ఫూర్తితోనే పోరాటం
- మేడిగడ్డను బాంబులు పెట్టి పేల్చే ప్రయత్నం
- కేసీఆర్ పేరు లేకుండా రేవంత్ ప్రసంగం లేదు
- గోడకున్న తుపాకీ సైలెంట్ గా ఉంటుంది.. పేలితే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్,నవంబర్29,(నిజం చెపుతాం)**

కేసీఆర్ స్ఫూర్తితో పోరాడతామని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణకు మొదట్నుంచీ కాంగ్రెస్ విలన్ అన్నారు. కేసీఆర్ ఏడాదిన్నరగా బయటకు రావట్లేదని అంటున్నారు. గోడకు వేలాడదీసిన తుపాకీ కూడా సైలెంట్ గా ఉంటుంది.. కానీ బయటకు వచ్చినప్పుడు ఎలా పేలుతుందో తెలుస్తోందన్నారు. ఇప్పుడున్న సీఎం రేవంత్ రెడ్డి.. కేసీఆర్ పేరు లేకుండా ఒక్క ప్రసంగం చేశారా? అని కేటీఆర్ ప్రశ్నించారు. నాయకుడు ఎప్పటికైనా నాయకుడే.. అర్భకుడు ఎప్పటికైనా అర్భకుడే అన్నారు.పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి వస్తే అసలు సంగతి తెలుస్తోందన్నారు. కాంగ్రెస్ తెలంగాణ తల్లిని అవమానించే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ తల్లిని తీసి కాంగ్రెస్ తల్లిని పెట్టారని ఆరోపించారు. తెలంగాణ తల్లి స్థానంలో రాహుల్ గాంధీ తండ్రిని పెట్టారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కాంగ్రెస్ కు శాపం కావచ్చు అన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణకు మాత్రం వరం అన్నారు.




### ముగిసిన మొదటి విడత

# నామినేషన్లు

- మొదటి విడతలో 4,236 గ్రామ పంచాయతీలు, 37,440 వార్డుల్లో నామినేషన్ల స్వీకరణ
- వచ్చే నెల 11న పోలింగ్, ఓట్ల లెక్కింపు

**హైదరాబాద్,నవంబర్29, (నిజం చెపుతాం)**

తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల మొదటి దశకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ గడువు ఈరోజు సాయంత్రంతో ముగిసింది. మొదటి విడతలో 4,236 గ్రామ పంచాయతీలకు, 37,440 వార్డులకు నామినేషన్లు స్వీకరించారు. ఆదివారం నామినేషన్ల పరిశీలన ఉంటుందని, అదే రోజు చెల్లుబాటు అయిన నామినేషన్ల వివరాలు వెల్లడిస్తారని అధికారులు తెలిపారు. సోమవారం అప్పీలు స్వీకరణ, డిసెంబర్ 2న అప్పీళ్ల పరిష్కారం ఉంటుందని పేర్కొన్నారు.డిసెంబర్ 3న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుందిఅదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను వెల్లడిస్తారు. వచ్చే నెల 11న పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఉపసర్పంచ్ ఎన్నిక జరుగుతాయని అధికారులు తెలిపారు.




### ఆధార్‌లో మొబైల్ నంబర్ మార్పునకు

# కొత్త సౌకర్యం

- ఓటీపీ, ఫేస్ అథెంటికేషన్‌తో ఇంటి నుంచే అప్‌డేట్
- త్వరలో ఈ సదుపాయం తీసుకురానున్నట్లు యూఐడీఏఐ ప్రకటన
- ఎం-ఆధార్ యాప్ ద్వారా అందుబాటులోకి రానున్న కొత్త ఫీచర్

**న్యూఢిల్లీ,నవంబర్29,(నిజం చెపు్తాం)**

ఆధార్ కార్డ్ వినియోగదారులకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) ఒక ముఖ్యమైన శుభవార్త చెప్పింది. ఇకపై ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్‌ను మార్చుకోవడానికి ఆధార్ సేవా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఇంట్లో నుంచే అప్‌డేట్ చేసుకునే సౌలభ్యాన్ని త్వరలో తీసుకురానున్నట్లు శుక్రవారం ప్రకటించింది.

# తెలంగాణ క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాలకు శుభసూచికంగా..కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీట్ల పంపిణీ





రామగుండం నవంబర్ 29, (నిజం న్యూస్)రామగుండం అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ ఆదేశాల మేరకు, అర్ జి-1జనరల్ మేనేజర్ కార్యాలయంలో..కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో..రామగుండం ప్రాంతంలో 1800 మెగావాట్ల పవర్ ప్లాంట్,అలాగే సింగరేణి లింగాపూర్ ఓసి లో 500 మెగావాట్ల సివిరేజ్ ప్లాంట్ కోసం తెలంగాణ క్యాబినెట్ 17000 వేల కోట్లు కేటాయించిన శుభ సందర్భంగా,కార్మికులకి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమ ముఖ్య అతిథులుగా.. మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొంతల రాజేష్,మున్సిపల్ కార్పొరేషన్ మాజీ ఫోర్ లీడర్ మహంకాళి స్వామి,సీనియర్ నాయకుడు కాల్వ కాల్వలింగ స్వామి,మాజీ కార్పొరేటర్ ముస్తఫా,వర్కింగ్ ప్రెసిడెంట్ తిప్పారపు శ్రీనివాస్,నాయిని ఓదెలు,4మెన్ కిరణ్ భాస్కర్ హాజరయ్యారు.

# అమ్మ ప్రేమను మైమరపించిన భాగ్యమ్మ - వీడ్కోలు సమయంలో విద్యార్థుల కంటతడి

కొత్తగూడ మండల రిపోర్టర్ నవంబర్ 29(నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో సుదీర్ఘ కాలం హాస్టల్ వార్డెన్గా సేవలందించిన భాగ్యమ్మ నేడు పదవీ విరమణ చేశారు. ఎన్నో సంవత్సరాలుగా అనేక బ్యాచ్లలో విద్యార్థులను తన సొంత పిల్లలిలా ఆదరిస్తూ, శ్రద్ధగా చూసుకున్న భాగ్యమ్మ సేవలను హాస్టల్ విద్యార్థులు భావోద్వేగంగా గుర్తుచేసుకున్నారు.వీడ్కోలు సమావేశంలో “అమ్మలాగే మాకు ప్రేమ, శ్రద్ధ చూపింది” అంటూ పలువురు విద్యార్థులు భావోద్వేగానికి లోనై కన్నీరు పెట్టుకున్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం ఎప్పుడూ ముందుండి, పాఠశాల మరియు హాస్టల్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన భాగ్యమ్మ కృషిని సిబ్బంది మరియు విద్యార్థులు విశేషంగా ప్రశంసించారు.పదవీ విరమణ సందర్భంగా ఆమెకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.




# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి..

**- టీయుడబ్ల్యూజె, ఐజేయు ఆధ్వర్యంలో..ధర్నా**



రామగుండం నవంబర్ 29, (నిజం న్యూస్) జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని,డిమాండ్ చేస్తూ..టీయుడబ్ల్యూజే, ఐజెయు జిల్లా శాఖ ఆద్వర్యంలో..శనివారం పెద్దపల్లి బస్టాండ్ వద్ద ధర్నా చేపట్టారు.రాష్ట్ర కమిటీ ఆద్వర్యంలో.. డిసెంబర్ 3 న,హైదరాబాద్ లో నిర్వహించ తలపెట్టిన మహా ధర్నా కరపత్రాలు ఆవిష్కరించారు. జర్నలిస్టులకు తక్షణమే అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని,ఆరోగ్య భీమా పథకాన్ని పునరుద్ధరించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని,కమిటీ వెంటనే ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులు డిమాండ్ చేశారు.డిసెంబర్ 3న హైదారాబాద్ మాసాబ్ ట్యాంక్ రాష్ట్ర సమాచార కమీషనర్ కార్యాలయం వద్ద, ఉదయం 10 గంటలకు జరిగే,మహా ధర్నా కార్యక్రమానికి జాతీయ రాష్ట్ర జిల్లా,మండల కమిటీల నాయకులు,యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో.. తరలివచ్చి విజయవంతం చేయాలని,యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్,కుమార్,జిల్లా అధ్యక్షులు వంశీ విధ్యానంద్,ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోల లక్ష్మణ్ గౌడ్,టికె శ్రీనివాస్,రాష్ట్ర మఫిషియల్ కమిటీ సభ్యులు సామల హరికృష్ణ,జిల్లా నాయకులు యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో.. పాల్గొన్నారు.

# బుపెల్లి బానయ్య సేవలు అపూర్వం



రామగుండం నవంబర్ 29,(నిజం న్యూస్) దమ్మాయి గూడ నాగారం మున్సిపాలిటీ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బుపెల్లి బానయ్య సంతాప సభ లో పలువురు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించించారు.ఈ సంతాప సభను ఉద్దేశించి సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ,దివంగత బానయ్య సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు,సీనియర్ సిటీజన్ లకు ఎన్నో సేవలు చేశారని,భౌతికంగా ఆయన లేకున్నను ఆయన సేవలు సమాజం గుర్తించుకుంటుదని,సింగరేణి విశ్రాంత ఉద్యోగుల పెన్షన్,మెడికల్ సర్వీసుల కొరకు ఉద్యమించి, మార్గదర్శులుగా ఉన్నారు.బానయ్య మరణం సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు తీరని లోటని తెలిపారు.ఈ సంతాప సభలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దండంరాజు రాంచందర్ రావు,ఉప ప్రధాన కార్యదర్శి ఆళ వందార్ వేణు మాధవ్,జి.వి.రాజి రెడ్డి,టి.ఉమాకర్, ఎం.విజయ్ బాబు,ఎస్.నర్సింగ్ రావు, జయంత్ కుమార్,రాజనర్సు, ఎస్.లక్ష్మి నారాయణచుక్కల నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 31 లోపు ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తు సమర్పించాలి..జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత

రామగుండం నవంబర్ 29, (నిజం న్యూస్) డిసెంబర్ 31 లోపు ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తు మర్పించాలని,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ %డ% ఎయిడెడ్ పాఠశాలలోని గిరిజన విద్యార్థిని,విద్యార్థులకు 3వ తరగతి నుండి 8వ తరగతి వరకు న్యూ స్కీం పథకం క్రింద,9 నుంచి, 10వతరగతి వరకు రాజీవ్ విద్యా దీవెన పథకము క్రింద గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు ప్రి-మెట్రిక్ స్కాలర్షిప్ ఈ-పాస్ లాగిన్ లో డిసెంబర్ 31లోపు,రిజిస్ట్రేషన్ చేసి హార్డ్ కాపీలను జిల్లా గిరిజన అభివృద్ధి ఆధికారి కార్యాలయం కరీంనగర్ కి త్వరితగతిన సమర్పించాలని,ఇతర వివరాలకు 9502664044 ఫోన్ నెంబర్ నందు సంప్రదించ గలరని గిరిజన అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనే క్రీడాకారిణులకు పండ్లు, గుడ్లు పంపిణీ చేసిన వరంగల్ జిల్లా కబడ్డీ సంఘం చైర్మన్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి నవంబర్ 29(నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ జూనియర్ బాలికల టోర్నమెంట్లో పాల్గొనే వరంగల్ జిల్లా బాలికల జట్టు శిక్షణ పొందుతున్న శిక్షణ శిబిరాన్ని వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, ఎస్సార్ యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ శనివారం సందర్శించారు.కరీమాబాద్ మున్నూరుకాపు కమ్యూనిటీ హాల్లో జరిగిన కార్యక్రమంలో క్రీడాకారిణులకు పండ్లు, గుడ్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిసెంబర్ 2, 3, 4 తేదీల్లో నల్గొండ జిల్లా నాగార్జునసాగర్లో జరగనున్న తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల కబడ్డీ టోర్నమెంట్లో వరంగల్ జట్టు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరును తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. క్రీడాకారిణులకు విజయాశీస్సులు తెలిపారు.అదే కార్యక్రమంలో క్రీడాకారిణులకు క్రీడా దుస్తులు మరియు మ్యాట్ షూస్ అందజేయాలని మున్నూరుకాపు సంఘ పెద్దలను డాక్టర్ శ్రీనివాస గౌడ్ కోరగా, సంఘ పెద్దలు దీనిని అంగీకరించి క్రీడాకారిణులకు దుస్తులు, మ్యాట్ షూస్ మరియు అవసరమైన ఇతర వసతులను అందిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో కరీమాబాద్ మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు తోట రమేష్, ప్రధాన కార్యదర్శి లక్కాకుల శ్యామ్, ఉపాధ్యక్షులు బొల్లం ప్రతాప్, డివిజన్ అధ్యక్షులు కస్తూరి రాజు, వరంగల్ జిల్లా కబడ్డీ సంఘం సహాయ కార్యదర్శి అక్తర్, కబడ్డీ కోచ్ యాట రవికుమార్ ముదిరాజు, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు శ్రావణ్ మరియు క్రీడాకారిణులు పాల్గొన్నారు.

# కూరగాయల మార్కెట్ను సందర్శించిన బిట్స్ చిన్నారులు



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) నవంబర్ 29: స్థానిక భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లోని ఎల్ కే జీ విద్యార్థులు కూరగాయల మార్కెట్ ను సందర్శించారు. స్థానిక ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాస చారి మాట్లాడుతూ చిన్నారులకు మార్కెటింగ్ వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు అలాగే రైతులు కష్టపడి పండించిన కూరగాయలను ఏ విధంగా విక్రయిస్తున్నారో ప్రత్యక్షంగా వీక్షించే విధంగా చిన్నారులను తీసుకొని వెళ్ళామని, తద్వారా రైతుల పైన గౌరవభావం పెరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రతి ఒక తరగతి నుండి ఏదో ఒక విషయంపై ఇలాంటి సందర్శనలు చేపడుతున్నామని దీని ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత అలవడుతుందని దానికనుగుణంగానే మా యొక్క ఉపాధ్యాయులు పని చేస్తున్నారని తెలియజేశారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన ఎల్ కే జీ ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. సందర్శనలో విద్యార్థిని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మద్యం డబ్బులతో ప్రలోభపెట్టే అభ్యర్థులను ఓడించాలి

**-ప్రజా సమస్యల పట్ల నిబద్ధతతో పనిచేసేవారిని గెలిపించాలి**

**- హామీలు ఇచ్చి విస్మరించిన పాలక పార్టీల మద్దతు దారులను మట్టికరిపించాలి**

**- చెన్నారావుపేట మండల సమావేశంలో ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి నవంబర్ 29(నిజం న్యూస్)స్థానిక సంస్థల ఎన్నికల్లో డబ్బు మద్యం ఇతర ప్రలోభాలతో ఓట్లు దండుకొని గెలువాలనుకునే అభ్యర్థులను ఓడించి గ్రామ ప్రజా సమస్యలపై అవగాహన కలిగి పరిష్కారం కోసం నిబద్ధతతో నిలబడి పోరాడే వారిని సర్పంచులుగా వార్డు మెంబర్లుగా ఎన్నుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ కోరారు.ఎంసిపిఐ(యు) చెన్నారావుపేట మండల సమావేశం కామ్రేడ్ మహమ్మద్ గోర్మియా అధ్యక్షతన పాపయ్య పేట గ్రామంలో జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పాలక పార్టీలు రాజకీయాలను వ్యాపారంగా మార్చి ఓటర్లను అంగట్లో సరుకులాగా కొనుగోలు చేసి గెలిచి ప్రజలను నిండా ముంచుతున్నారని ఈ క్రమంలో ప్రజా సమస్యలను విస్మరించి సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్నారని అలాంటి ప్రలోభ పెట్టే అభ్యర్థుల పట్ల గ్రామీణ ప్రజలు ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గ్రామాల్లో సమస్యలు పేరుకు పోవడానికి పాలకుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని స్థానిక సంస్థలకు తగినన్ని నిధులు కేటాయించకుండా స్థానిక సంస్థలను నిర్వీర్యపరుస్తున్నారని ఇలాంటి పరిస్థితుల్లో స్థానిక సమస్యలపై అవగాహన చిత్తశుద్ధి నిజాయితీ కలిగిన అభ్యర్థులను సర్పంచులుగా వార్డు మెంబర్లుగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ వ్యవస్థను పటిష్ట పరిచే విధంగా స్థానిక సంస్థలకు ప్రత్యక్షంగా 50 శాతం నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. లేకపోతే గ్రామాల అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. కొత్తగా ఎన్నికయ్యే అభ్యర్థులు రాజకీయాలకతీతంగా గ్రామాల అభివృద్ధి కోసం పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంటుందని అందుకని ప్రజా సమస్యల పరిష్కార కోసం నికరంగా నిలబడే ఎంసిపిఐ(యు) బలపరిచే అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న మండల కన్వీనర్ జన్ను రమేష్ కో కన్వీనర్ అబ్బదాసి అశోక్ మండల నాయకులు మొర్రి శ్రీను రాజిరెడ్డి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు యూరియా అందేలా పక్కా ప్రణాళిక





**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- యూరియా అమ్మకాల పర్యవేక్షణ యాప్ ను ప్రతి ఒక్క డీలర్ వినియోగించాలి..**

రామగుండం నవంబర్ 29,( నిజం న్యూస్)జిల్లాలోని ప్రతి రైతుకు అవసరమైన యూరియా అందేలా పక్క ప్రణాళిక రూపకల్పన చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శనివారం పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి రైతు వేదిక వద్ద యూరియా అమ్మకాల పర్యవేక్షణ యాప్ పై ఎరువుల డీలర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,గత ఏడాది కంటే 7 నుంచి,8 వేల మెట్రో టన్నుల యూరియా సరఫరా అధికంగా జరిగినప్పటికీ వానాకాలం సమయంలో యూరియా సమస్య ఉత్పన్నమైందని, తనిఖీల లో 4 డీలర్ల షాప్ లోను సీజ్ చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి రైతుకు అవసరమైన మేర యూరియా అందాలనే లక్ష్యంతో ప్రభుత్వం యూరియా అమ్మకాల పర్యవేక్షణ యాప్ ప్రవేశ పెట్టిందని అన్నారు.యాప్ ద్వారా రైతులు పద్ధతి ప్రకారం సాగు చేసే పంటల ఆధారంగా యూరియా అమ్మకాలు జరపాలని తెలిపారు.రైతులు సాగు చేస్తున్న పంట,ఎంత యూరియా అవసరం అవుతుంది.ఇప్పటి వరకు ఎంత యూరియా కొనుగోలు చేశారు,ఇంకా ఎంత అవసరం ఉంది వంటి వివరాలు యాప్ లో నమోదవుతాయని అన్నారు.రైతు అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా ఈ యాప్ ద్వారా,నియంత్రించే అవకాశం ఉందని అన్నారు.ఎరువుల డీలర్లు తప్పనిసరిగా యూరియా విక్రయం సమయంలో..ఈ యాప్ వినియోగించి యూరియా అమ్మకం వివరాలను వీటిలో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు.యూరియా కృత్రిమ కొరత సమస్య యాప్ ద్వారా తొలగిపోతుందని అన్నారు.యాసంగి సీజన్ కు అవసరమైన మేర యూరియా పెద్దపల్లి జిల్లాలో అందుబాటులో ఉందని,ప్రతి ఒక్క రైతుకు యూరియా చేరేందుకు ఈ వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.ఈ యాప్ ను ప్రతి ఒక్క డీలర్ తప్పనిసరిగా వినియోగించుకొని రైతులకు ఇబ్బంది కాకుండా చూడాలని,యాప్ వినియోగించని డీలర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్,పిడిఏ అంజని,యూరియా డీలర్లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బిఅర్ఎస్ పార్టీ ల్లో చేరిక

- మాజీ మంత్రి. లక్ష్మారెడ్డి. సమక్షంలో చేరిక

నవాబ్ పేట నవంబర్ 29, (నిజం చెపుతాం) నవాబు పేట మండల కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి. జిల్లా కిసాన్ సెల్ సెక్రటరీ. రేకుల చౌడాపూర్. గ్రామా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. సత్యం గౌడ్.ఊరంచు తండా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. కేతావత్. రెడ్యానాయక్. తో పాటు చేగురి శ్రీనివాస్. గొల్ల రాఘవులు. గోపాల్ గౌడ్. డి పాపయ్య. వద్దే రమేష్. ఊరంచు. తండా యూవకులు. కె. రమేష్ నాయక్ రాజు నాయక్. నరేష్ నాయక్. రాజు నాయక్. తో పాటు పలువురు.కాంగ్రెస్ పార్టీ నుండి బి అర్ ఎస్ పార్టీ ల్లో చేరినారు. వారిని పార్టీల్లోకీ ఆహ్వానిచ్చిన మాజీ మంత్రి వర్యులు...

# తెలంగాణ ప్రజలకు పవన్ క్షమాపణ చెప్పాల్సిందే

**ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**



జడ్చర్ల నవంబర్ 29, (నిజం చెపుతాం)తెలంగాణ ప్రజలవి దిష్టి కళ్లు అనడం కరెక్ట్ కాదుఏపీపై ప్రేముంటే పవన్ తెలంగాణలోని ఆస్తులు అమ్ముకోవాలిఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి ఉంటే పవన్ సత్తా ఏమిటో తెలిసే15 ఏళ్ల తర్వాత 70 ఏళ్ల వయసులో పవన్ సీఎం అయి చేసేదేముందిఏపీ డిప్యుటీ సీఎం పవన్ కళ్యాణ్ పై అనిరుధ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజలవి దిష్టి కళ్లు అంటూ వ్యాఖ్యానించిన ఏపీ డిప్యుటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేసారు. పవన్ కు ఏపీపై ప్రేమ ఉంటే తెలంగాణలో ఉన్న ఆస్తులు అమ్ముకొని విజయవాడకు వెళ్లిపోవాలని, అలా చేయకుండా కొత్తగా ఇక్కడ ఆస్తులు ఎందుకు కొంటున్నారని నిలదీసారు. మెగా స్టార్ చిరంజీవికి తమ్ముడు కాకపోయి ఉంటే పవన్ యాక్టర్ అయి ఉండేవారా? అని ప్రశ్నించారు. సామాన్యుడైన తాను పదేళ్లకే సీఎం అభ్యర్థి అవుతానని అంటుంటే పవన్ 15 ఏళ్ల తర్వాత సీఎం అవుతానంటున్నారని, 70 ఏళ్ల వయసులో ఆయన సీఎం అయి చేసేదేముందని ఎద్దేవా చేసారు.తెలంగాణ ప్రజల దిష్టి కళ్లు తలగడం కారణంగా గోదావరి ప్రాంతం ఆగమైపోయిందంటూ పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ శనివారం మీడియా ప్రతినిధులతో మాట్లాడిన అనిరుధ్ రెడ్డి పవన్ కళ్యాణ్ ను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేసారు. తాము కూడా మెగాస్టార్ చిరంజీవి, బాలయ్య, పవన్ కళ్యాణ్, ప్రభాస్, అల్లు అర్జున్ లాంటి సినీ హిరోలు అందరినీ అభిమానిస్తామని చెప్పారు.ఆంధ్రలో జగన్ గెలిస్తే టీడీపీ, జనసేన, బీజేపీ వాళ్లందరూ హైదరాబాద్ కు వచ్చి తలదాచుకుంటారని, టీడీపీ గెలిస్తే వైసీపీ వాళ్లు హైదరాబాద్ లో తలదాచుకుంటారని, తలదాచుకోవడానికి, వ్యాపారాలు చేసుకోవడాని హైదరాబాద్ తెలంగాణా కావాలి గానీ, తెలంగాణ ప్రజలది నరదిష్టి అని నిందిస్తారా? అని అనిరుధ్ రెడ్డి నిలదీసారు. 'మీరు క్షమాపణ చెప్పాల్సిందే లేకపోతే హైదరాబాద్ లో ఎందుకు ఆస్తులు కొంటున్నారు, అప్పులన్నీ తీరిపోయినాయంట కదా, అని ప్రజలందరూ అంటున్నారు..' అని పవన్ ను ఉద్దేశించి అనిరుధ్ వ్యాఖ్యానించారు. రామ్ చరణ్, అల్లు అర్జున్ తెలంగాణ అమ్మాయిలనే పెళ్లి చేసుకున్నారని ప్రస్తావిస్తూ, మా ఆస్తులు కావాలి, మాకు సంబంధించినవన్నీ కావాలి కానీ మావి దిష్టి కళ్లు అంటారా అని పవన్ ను నిలదీసారు. కాగా సినిమా టిక్కెట్ ధరలు పెంచాలంటే అందులో 20 శాతం మొత్తాన్ని సినీ కార్మికులు అందరికీ ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని గుర్తు చేసారు, సీఎం రేవంత్ రెడ్డికి హ్యాట్సాఫ్ అని పేర్కొన్నారు.

# వాచ్యతండా సర్పంచ్ బరిలో హథిరాం నాయక్ (చిన్న)



సంస్థాన్ నారాయణపురం,వాచ్య తాండా,నవంబర్29,(తెలంగాణ గళం): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని వాచ్యతండా సర్పంచ్ బరిలో ఉన్నారు హతీ రామ్ నాయక్,(చిన్న).ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో యువతకు ప్రాధాన్యతను ఇస్తూ గ్రామ ప్రజలు తనను గ్రామ సర్పంచ్ గా గెలిపించాలని ప్రజలను కోరారు.నేడు మారుతున్న కాలానికి అనుగుణంగా గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పత్రిక ముఖంగా ఆయన తెలియజేశారు.గ్రామంలోని సమస్యలను తీర్చడానికి కంకణ బద్రుడనై గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,ఆయన అభిమానులు,తదితరులు,పాల్గొన్నారు.

# మహిళ దారుణ హత్య

**- చంపి ఊరు పక్కన ఉన్న బావిలో శవాన్ని పడేసిన నిందితుడు రాజు.**

**- మృతురాలి భర్త శ్రీను ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు.**

**- విచారణ చేయగా హత్య చేసినట్లు ఒప్పుకున్న నిందితుడు రాజు.**

**- చింతపల్లి మండలం పాలెం తండాలో ఘటన.**



చింతపల్లి నవంబర్ 29 నిజం చెపుతాం.అక్రమ సంబంధం నేపథ్యంలో ఓ మహిళను దారుణంగా హత్య చేసి బావిలో పడేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మృతురాలి భర్త, బంధువులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం చింతపల్లి మండల పరిధిలోని పాలెం తండాకు చెందిన సభావత్ జ్యోతి (30) అనే మహిళకు అదే గ్రామానికి చెందిన సభావట్ రాజు అనే వ్యక్తితో అక్రమ సంబంధం ఉన్న నేపథ్యంలో మంగళవారం రోజున ఇద్దరి మధ్య గొడవ జరిగి రాజు జ్యోతిపై దాడిచేయగా జ్యోతి మృతిచెందింది.జ్యోతి మృతదేహాన్ని ఊరి పక్కనే ఉన్న బావిలో పడవేశాడు. జ్యోతి కోసం భర్త, బంధువులు వెతకగా.. ఎక్కడా ఆచూకీ దొరక్కపోవడంతో పోలీస్ స్టేషన్ లో తన భార్య కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు తమదైన శైలిలో విచారణ చేయగా ఈ హత్యతో రాజుకు సంబంధం ఉందని గుర్తించి అక్రమ సంబంధం నేపథ్యంలోనే హత్య జరిగిందని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు.ఈ హత్య విషయంలో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది చింతపల్లి ఎస్సై రామ్మూర్తి పేర్కొన్నారు. సంఘటనా స్థలాన్ని దేవరకొండ డిఎస్పి శ్రీనివాసరావు, నాంపల్లి సీఐ రాజు, కొండమల్లేపల్లి సిఐ నవీన్ కుమార్ పరిశీలించారు. మృతదేహాన్ని ఫైర్ ఇంజన్ సహాయంతో బావి నుండి వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి తరలించినట్లు పేర్కొన్నారు.

# ఆశ హాస్పిటల్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్




జడ్చర్ల నవంబర్ 29, (నిజం చెపుతాం)

కేంద్రం లోని లక్ష్మీనగర్ కాలనీ భారత్ పెట్రోల్ బంక్ పక్కల నూతనంగా నిర్మించిన ఆశ హాస్పిటల్లి ను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి నిర్మాణ శైలిని, అందులోని అత్యాధునిక సదుపాయాలను ప్రత్యేకంగా అభినందించారు. విశాలమైన ప్రాంగణం, సుందరమైన భవన నిర్మాణం, రోగుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వసతులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఆధునిక వైద్య పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్యులు, మరియు అంకితభావంతో పనిచేసే నర్సులు మరియు ఇతర సిబ్బంది ఈ ఆసుపత్రికి గొప్ప బలం అని ప్రశంసించారు. సేవా దృక్పథంతో ప్రజలకు, ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉన్నత వైద్య సేవలందించాలని హాస్పిటల్ యాజమాన్యానికి సూచించారు. రోగుల అవసరాలను ప్రాధాన్యంగా తీసుకుని, మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని కోరారు. వైద్య రంగంలో నాణ్యతను మరియు పారదర్శకతను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

# యువత నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపుపై దృష్టి పెట్టాలి...





**- యువతకు ఉపాధి - ఉద్యోగాల కల్పనే లక్ష్యం దిశగా కూటమి ప్రభుత్వం...**

**- జాబ్ మేళాలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...**

నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో) కొత్తపేట :రాష్ట్రంలోని యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్పష్టం చేశారు. శనివారం కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో యువతను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఏడాది లక్షలాదిమంది యువత తమ చదువులు పూర్తి చేసుకుని బయటకు వస్తున్నారని, వారందరికీ ఉ పాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత అందరి మీద ఉ ందన్నారు. అందుకే ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉ ప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం వికసిత భారత్ 2047 అనే కార్యక్రమంతో ముందుకు వెళు తుందన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి యువత వ్యక్తిగతంగా తమ కాళ్ళపై తాము నిలబడేలా ఎమ్ఎస్ఎమ్ఈ పరిశ్రమల ఏర్పాటు, ఉపాధి కల్పించే జాబ్ మేళాలు,వనరులు, అవకాశాలపై దృష్టి పెట్టి యువతీ యువకులకు భవిష్యత్తు అందించడానికి సోపానాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం చదువుకున్న యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇలాంటి జాబ్ మేళాలతో పాటు రాష్ట్రానికి వివిధ పరిశ్రమలు వచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఏ రాష్ట్రానికి ఇవ్వనటువంటి సహకారం కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి అందిస్తుందని తెలిపారు. నిన్నటి రోజున అమరావతిలో ఒకే చోట అన్ని కేంద్ర బ్యాంకులు, బీమా సంస్థల కార్యాలయాల నిర్మాణానికి శంకుస్థాపన జరగడమే అందుకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలస్థాపన, ఉపాధి కల్పన, అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని చదువుకున్న యువతీ, యువకులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. యువత నైపుణ్యాలను, కమ్యూనికేషన్ ను పెంపొందించుకోవాలని, అలా చేస్తే ఎక్కడకు వెళ్లినా రాణించగలుగుతారని దిశా నిర్దేశం చేశారు.అనంతరం జాబ్ మేళాలో ఎంపికైన యువతీ, యువకులకు ఉద్యోగ ధ్రువీకరణ పత్రాల కాపీలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కంఠంశెట్టి శ్రీనివాస్, పాలూరి సత్యానందం,ధరణాల రామకృష్ణ, జక్కంపూడి బాలాజీ, కముజు గంగాధర్,నల్ల రమణ, కొప్పిశెట్టి ప్రసాద్,కముజు శ్రీను మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆశ హాస్పిటల్‌లో సినీ నటుడు అలీ



జడ్చర్ల నవంబర్ 29 (నిజం చెపుతాం) పట్టణంలో శనివారం ప్రముఖకమెడియన్ సినీ నటుడు ఆలీ సందడి చేశారు. జడ్చర్ల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓ ఆసుపత్రిని ప్రారంభించడానికి ప్రముఖ కమెడియన్ సినీ హీరో ఆలీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆస్పత్రి యజమాన్యంతో కలిసి ఆసుపత్రిని రిబ్బెన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నటుడు అలీ మాట్లాడుతూ ఆసుపత్రి ప్రారంభం సందర్భంగా జడ్చర్ల పట్టణానికి తను రావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. జడ్చర్ల పట్టణంలో ఆసుపత్రి ప్రారంభించడానికి అలీ వచ్చారన్న విషయం తెలుసుకున్న పట్టణ ప్రజలు, అభిమానులు నూతన ఆసుపత్రి వద్దకు చేరుకొని ఆలీతో సెల్ఫీ దిగడానికి ఎగబడ్డారు. దీంతో పోలీసులు ఆలీకి రక్షణ కల్పించి ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు చేపట్టారు.

# మాచర్ల శ్రీనివాస్ మరణం తీరనిలోటు హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్



తొర్రూరు నవంబర్ 29(నిజం చెప్పుతాం) తొర్రూరు డివిజన్ నవంబర్ 29 శనివారం పరిధిలోని స్థానిక మున్సిపల్ కేంద్రం మహబూబాబాద్ జిల్లా అన్నారం రోడ్డు విశ్రాంతిభవనం దగ్గరఅమ్మాపురం గ్రామానికి చెందిన కానుక రిపోర్టర్ గౌడ సంఘం నాయకులు మానవ హక్కుల న్యాయ సేవా సంఘం నాయకులు మాచర్ల శ్రీనివాస్ సంతాప దినం సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు ఘన నివాళులర్పించిన హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్. జర్నలిస్టులతో కలిసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఐజేయు సభ్యులు దూలము శ్రీనివాస్. డిజిటల్ మీడియా అధ్యక్షులు వెంకటేశ్వర్లు. గౌరవ అధ్యక్షులు వెల్తురి పూర్ణచందర్. అమీర్. కిషన్. రాజేందర్. కృష్ణ రెడ్డి. రాజు. యాదగిరి.బూరుగు శ్రీకాంత్ గౌడ్. డివిజన్ కమిటీ సభ్యులు కొండ్లె ఉమేష్. రాష్ట్ర కమిటీ సభ్యులు దేశ గాని అశోక్ గౌడ్. జిల్లా కమిటీ సభ్యులు వీరస్వామి. నరేష్. మహేష్. తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల వేతనాలు పెంచేవరకు పోరాటాలు





**- కాకినాడ జిల్లా 6వ మహాసభలో గౌరవ అధ్యక్షురాలు బేబీరాణి పిలుపు**

**- రాసిచ్చిన హామీల మేరకు ఆదేశాలు విడుదల చేయాలని డిమాండ్**

కాకినాడ, నవంబర్ 29 (నిజం ప్రతినిధి):ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ కాకినాడ జిల్లా 6వ మహాసభలు కచేరిపేట సుందరయ్య భవన్ నందు సీనియర్ కామ్రేడ్ మేరీ నిర్మల అనంత కుమారిజెండా ఆవిష్కరణ చేసి ప్రారంభించారు. ఈ మహాసభను ఉద్దేశిస్తూ జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి.బేబీరాణి, ఆశా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ళ పద్మ, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి మాట్లాడుతూ,గత ఆరేళ్ల నుండి ఆశా వర్కర్స్ కి వేతనాలు ప్రభుత్వాలు పెంచలేదని, కానీ నిత్యవసర సరుకుల ధరలు మాత్రం అనేకరెట్లు పెరిగాయని, తక్షణం ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆన్ లైన్ వర్క్ ల పేరుతో ఆశాలపై వేధింపులు ఆపాలని, ఎన్నికల ముందు చేసిన పోరాటం ఫలితంగా రాసి ఇచ్చిన హామీల మేరకు తక్షణం ఆదేశాలు విడుదల చేయాలని కోరారు. ఆశా కార్యకర్తలకు గ్రాడ్యుటీ చెల్లించాలని, నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ చేయాలని, ఆశాలు ప్రభుత్వ ఉద్యోగులనే పేరుతో కుటుంబంలోని సభ్యులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినెల ఆశాల సమస్యలపై డిఎంహెచ్ఓ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించాలని, పై డిమాండ్ల సాధనకోసం అలుపెరుగని పోరాటాలకు ఆశాలు సిద్ధపడలాని పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు 68 పిహెచ్సిలనుండి నాయకులు హాజరయ్యారు. ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రవతి సౌహార్ద సందేశం ఇచ్చారు.ఆనంతరం జిల్లా గౌరవ అధ్యక్షురాలిగా జి.బేబీరాణి, అధ్యక్షురాలిగా రాయుడు.నాగలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా చంద్రమళ్ల పద్మ, కోశాధికారిగా నొక్కు లలిత, ఆఫీస్ బేరర్స్ గా ఎం.లక్ష్మీ, ఎం.భారతీ ప్రియ, ఎన్.ఉమాదేవి, ఎం.ఆశాజ్యోతి, మలకా నాగలక్ష్మి, చెక్కల వేణి, ఎల్.దుర్గాదేవి, వర్కింగ్ కమిటీ సభ్యులుగా అంకాడి పద్మావతి, వెంకటలక్ష్మి, సత్యవేణి, వెంకటలక్ష్మి, వీరలక్ష్మి, పిఠాపురం వెంకటలక్ష్మి, మంగారత్నం, హేప్రి గ్రేస్, ఆనంతలక్ష్మి, సత్యవతి, వరలక్ష్మి, శాంతి, చిలకమ్మ, రమణమ్మ, గంగాభవాని, నుకరత్నం, సత్యవతి, కన్నయమ్మ, మరియా రత్నం, భవాని, అరుణ 21 మందితో ఏకగ్రీవంగా ఏర్పడింది.

# స్థానిక శ్రీ స్వామినారాయణ ఇంటర్నేషనల్ గురుకుల పాఠశాల కు నోటీసులు జారీ చేసిన మానవ హక్కుల సంఘాం (హెచ్ ఆర్ సి)

జడ్చర్ల నవంబర్ 29 (నిజం చెపుతాం) స్థానిక శ్రీ స్వామి నారాయణ గురుకుల పాఠశాలకు నోటీసులు జారీ చేసిన మనవ హక్కుల కమిషన్ ( హెచ్ ఆర్ సి) పాఠశాలకు పంపాలంటేనే ఒకంత ఆందోళన చెందే విధంగా వ్యవహరిస్తూ విద్యార్థి కర్ణభేరి పలిగేలా కొట్టాడని మానవ హక్కుల సంఘని దృష్టికి తీసుకెళ్లిన స్థానిక న్యాయవాది పెద్దింటి. రవీంద్రనాథ్, జడ్చర్లలోని శ్రీ స్వామి నారాయణ గురుకుల పాఠశాల ఉపాధ్యాయుడు. విద్యార్థి అల్లరి చేస్తున్నాడని ఆగ్రహించిన ఉపాధ్యాయుడు చెవిపై కొట్టడంతో కర్ణబెరి పూర్తిగా దెబ్బతింది. దీంతో ఆగ్రహించిన విద్యార్థి తల్లిదండ్రులు మరియు విద్యార్థి సంఘాలు పాఠశాలలో ఆందోళనా దిగిన పరిస్థితి తెలిసిన విషయమే. శ్రీ స్వామి నారాయణ ఇంటర్నేషనల్ గురుకుల పాఠశాలలో హాస్టల్లో ఉంటూ ఎనిమిదవ తరగతి చదువుతున్న హైదరాబాద్ కి చెందిన సిద్ధార్థ అనే విద్యార్థిని అల్లరి చేస్తున్నాడని ఈ నెల 7వ తేదీన క్లాస్ టీచర్ నాగరాజు చెవిపై కొట్టడంతో ఫోన్లో విద్యార్థి తన తల్లిదండ్రులకు తెలపడంతో పాఠశాల వద్దకు వచ్చి విద్యార్థిని ఇంటికి వెళ్లిన అనంతరం విద్యార్థికి బాగా చెవి నొప్పి రావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లారు తల్లిదండ్రులు. దీంతో విద్యార్థిని గమనించిన వైద్యులు చెవి కర్ణభేరి పూర్తిగా దెబ్బతిందని వినికిడి ని కూడా కోల్పోయాడని తెలపడంతో ఆగ్రహించిన విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల వద్దకు చేరుకొని ఆందోళనకు దిగారు. తమ కుమారుడి చెవిపై కొట్టడంతో వినికిడిని పూర్తిగా కోల్పోయాడని పాఠశాల యాజమాన్యమే తమ కుమారుడికి న్యాయం చేయాలని ఆందోళనకు దిగారు. ఇదిలా ఉండగా పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్ రెడ్డి విద్యార్థి పై చేయి చేసుకున్నందుకు తనని సస్పెండ్ చేశామని మాట దాట వేశాడు. కానీ అంతలోపే ఉపాధ్యాయుడు నాగరాజును పాఠశాలలోనే ఓ గదిలో దాచి ఉంచడంతో బాధిత విద్యార్థి కుటుంబంకులు దాడికి దిగారు. దీంతో పాఠశాలలో ఒక్కసారిగా ఆందోళనకర వాతావరణం నెలకొంది. విషయం తెలుసుకున్న ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ నాయకులు పాఠశాల వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. మరోవైపు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఆందోళన విరమింపే ప్రయత్నం చేశారు. కాగా పాఠశాలలో ఉ పాధ్యాయుడు నాగరాజు నిత్యం విద్యార్థుల పై చేయి చేసుకుంటాడని నిత్యం తమను భయాందోళనకు గురి చేస్తున్నాడని తోటి విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు తమ కొడుకు పై ఉపాధ్యాయుడు నాగరాజు అకారణంగా చేయి చేసుకోవడంతో తమ కొడుకు పూర్తిగా వినికిడిని కోల్పోయాడని పాఠశాల యాజమాన్యమే తమకు న్యాయం చేయాలని విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు ఆవేదన వ్యక్తం చేశారుఈ విషయాన్ని బాధిత విద్యార్థి పట్ల న్యాయం చేయాలని స్థానిక న్యాయవాది పెద్దింటి రవీంద్రనాథ్ మానవ హక్కుల సంఘాని ఆశ్రయిస్తే, తక్షణమె మన హక్కుల కమిషన్ సీరియస్ తీసుకొని స్కూల్ యాజమాన్యానికి మరియు డిఈఓ కి నోటీసులు జారీ చేయడం జరిగింది. ఈ సంఘటనపై పూర్తి విచారణ జరిపి సామాగ్ర రిపోర్ట్ను డిసెంబర్ 12 తెది నాడు హైదరాబాదులోని మానవ హక్కుల సంఘంనికి సమర్పించాలని నోటీసులు జారీ చేసింది.


# రక్షణ కాస్తున్న మహిళలకే రక్షణ కరువైంది

**- జిజిహెచ్లో మహిళలను వేధిస్తున్న కామాంధుడిపై చర్య తీసుకోవాలి%- %సిఐటియుసి**



కాకినాడ, నవంబర్ 29 (నిజం ప్రతినిధి):కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డ్స్ గా అధిక శాతం మహిళలే పని చేస్తున్నారు. మహిళల స్థితిగతులు తెలుసుకొని వారిని ఎంపిక చేసుకొని ఫోన్ల ద్వారా కామ వాంఛన తీర్చాలని లైంగిక వేధింపులకు గురి చేస్తున్న సిఐటియు ప్రజా సంఘం అధ్యక్షుడు ధర్మా పై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ డిమాండ్ చేశారు.శనివారం ఉదయం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ సమస్యలు తెలుసుకునేందుకు అధ్యక్షులు తోకల ప్రసాద్ ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి సమస్యను అడిగి తెలుసుకోగా మహిళల సెక్యూరిటీ గాడ్స్ పై జరుగుతున్న వేధింపులు బయటపడ్డాయని, ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డ్స్ గా అధిక శాతం మహిళలే పనిచేస్తున్నారని, పి.ఎఫ్ ఖాతాలు ఎకౌంట్లో పడేలా చేస్తామని ఆసుపత్రిలో డబ్బులు వసూలు చేస్తున్నారని, డబ్బులు ఇవ్వకపోతే విధుల నుండి నిలుపుదల చేస్తామని బెదిరింపులు చేస్తున్నారని, కామ వాంఛను కోరికలు తీర్చాలని ఫుల్లుగా మద్యం సేవించి నెల రోజులుగా ఫోన్లు ద్వారా మహిళలని బెదిరిస్తున్నారని,మహిళను లైంగిక వేధిస్తున్న ధర్మాపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రసాద్ అన్నారు. రక్షణ కాస్తున్న మహిళలకే రక్షణ కరువైందని పిఎఫ్ ఖాతాలో జమ చేస్తామని 500 రూపాయలు వసూలు చేశారని, ఖాతాలో జమ అయినందుకు 1000 రూపాయలు ఫోన్ చెయ్ చేయాలని బెదిరిస్తున్నారని, లేదంటే విధులకు నిలుపుదల చేస్తామని సిఐటియుగా వార్నింగ్ ఇస్తున్నారని ఆయన అన్నారు. మహిళను వేధింపులు గురి చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేకుంటే ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని ప్రసాదన్నారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెంట్ గారికి, కాంట్రాక్టర్ వారికి సెక్యూరిటీ గార్డ్ బంధువులు, యూనియన్ ఆధ్వర్యంలో ఫిర్యాదులు తెలియజేశామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కె.వి.రామయ్య, ప్రధాన కార్యదర్శి ఎన్. అనిల్ కుమార్, కాటూరి రాజు, ఏ లావా, కే లక్ష్మి, అప్పారావు, శ్రీవల్లి, తదితరులు పాల్గొన్నారు.

# నేటి రాత్రి నుండి సైక్లోన్ "దిట్వా"ప్రభావం:వాతావరణ శాఖ




నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో)కాకినాడ జిల్లా:నవంబర్ 29వ రాత్రి నుండి డిసెంబర్ 4 వరకు 'సైక్లోన్ దిట్వా' ప్రభావం మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై పూర్తి స్థాయిలో ఉండనుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ముఖ్యంగా దక్షిణ కోస్తాలోని తిరుపతి మరియు నెల్లూరు జిల్లాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని,ప్రాంతాల వారీగా వర్షపాత వివరాలు తెలియచేసింది.దక్షిణ కోస్తా ఆంధ్రా (తిరుపతి, నెల్లూరు, దక్షిణ ప్రకాశం) ఈ ప్రాంతంలో నవంబర్ 30 రాత్రి నుండి డిసెంబర్ 4 రాత్రి వరకు వర్షాలు ఉంటాయని, ఇందులో ప్రధానంగా డిసెంబర్ 1 మరియు డిసెంబర్ 2 ఉదయం వరకు అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. డిసెంబర్ 3 మరియు 4 తేదీల్లో తుఫాను ప్రభావం వల్ల వర్షాలు కొనసాగుతాయని, మొత్తంగా ఈ ప్రాంతంలో భారీ నుండి అతి భారీ వర్షాలు పడతాయని, ముఖ్యంగా తిరుమల ప్రాంతంలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. మధ్య ఆంధ్రా (మిగిలిన ప్రకాశం, బాపట్ల, ఎన్టీఆర్, కోనసీమ, కాకినాడ, ఏలూరు, గుంటూరు, పల్నాడు, తూర్పు %ఁ% పశ్చిమ గోదావరి)లో డిసెంబర్ 1 మరియు డిసెంబర్ 2వ తేదీల్లో వర్షాలు ఉంటాయని, డిసెంబర్ 2 నుండి వర్షాలు తగ్గుముఖం పడతాయని పేర్కొంది. తెలంగాణ సరిహద్దుకు దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు, సముద్ర తీరానికి (బంగాళాఖాతం) దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. విజయవాడ – గుంటూరు – ఏలూరు ప్రాంతాల్లో కచ్చితంగా వర్షాలు పడే అవకాశం ఉందని,ఉత్తరాంధ్ర ప్రాంతం (వైజాగ్, విజయనగరం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం, అనకాపల్లి)లోడిసెంబర్ 2న మాత్రమే వర్షాలు ఉంటాయని,అయితే డిసెంబర్ 1న వైజాగ్ – అనకాపల్లి ప్రాంతాల్లో అక్కడక్కడ ముందస్తు జల్లులు పడవచ్చని పేర్కొంది. ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు ఉండకపోవచ్చని తెలిపింది. కానీ మేఘావృతమైన ఆకాశం మరియు చల్లని వాతావరణంతో పాటు అప్పుడప్పుడు జల్లులు లేదా తేలికపాటి వర్షాలు పడతాయని వివరాలు తెలిపింది.

# మోడరన్ ఎస్.ఎస్.సి బిట్ బ్యాంక్ విడుదల చేసిన ఆర్డీఓ అఖిల



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా(రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... సెప్టెంబర్ 29..నిజం చెపుతాం న్యూస్మోడరన్ విద్యాసంస్థలు ప్రతీ సంవత్సరం టెన్త్ విద్యార్థులకు ఉచితంగా అందజేస్తున్న ఎస్.ఎస్. సి. బిట్ బ్యాంక్ బుక్స్ ని శుక్రవారం రామచంద్రపురం ఆర్డీఓ డి. అఖిల విడుదల చేసారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి రావు తొలికాపీని కొత్తపేట ఆర్డీఓ పి.శ్రీకర్ కి అందజేసారు. అనంతరం జి. వి. రావు మాట్లాడుతూ... టెన్త్ పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కుల సాధనకు, ఉత్తీర్ణత శాతాన్ని మెరుగుపరచడానికి ఈ బుక్స్ ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రతి విద్యా సంవత్సరం సుమారు 2000 పుస్తకాలను ఉచితంగా టెన్త్ క్లాస్ విద్యార్థులకు అందజేస్తున్నామన్నారు. అనంతరం ఆర్డీవో డి. అఖిల మాట్లాడుతూ.... టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఉపకరించేలా ఈ పుస్తకాన్ని ఉచితంగా అందజేస్తున్న జి. వి. రావు అభినందనీయులని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మోడరన్ జి.ఆర్. సి.జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్ పాల్గొన్నారు

# అన్నదాత సుఖీభవ రెండ వ విడత కార్యక్రమం



కాకినాడ, నవంబర్ 29 (నిజం ప్రతినిధి): కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం కరప నడకుదురు గ్రామంలో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని అధికారులు కలిసి నియోజకవర్గ కో కో ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ బాబి ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతు సోదరులతో మాట్లాడిన బాబి, ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతన్నలకు ఇచ్చిన హామీ ప్రకారం రెండో విడత అన్నదాత సుఖీభవ నిధులను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసినట్టు తెలిపారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంచ సూత్రాలను రైతుల జీవితాల్లో మార్పు తేవాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ, ఈ సూత్రాలపై అధికారులు గ్రామాల్లో మరింత అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా ప్రకాష్ గౌడ్, కరప మాజీ ఎంపీపీ గుల్లపల్లి శ్రీనివాస్, దవులూరి కృష్ణకాంత్, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# చొల్లెడు సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన కదిరే లింగస్వామి



మునుగోడు నవంబర్ 29 (నిజం న్యూస్): మునుగోడు మండలం చొల్లెడు గ్రామానికి చెందిన కదిరె లింగస్వామి సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ పత్రం రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో కదిరే భిక్షం, మాదాసు నరసింహ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# సేంద్రియ ఎరువుల వాడకంతో- ఆరోగ్యకర వాతావరణంలో పంటలు






**- అధిక దిగుబడులకు నాంది..**
**- యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి...**

నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో)కాకినాడ జిల్లా, పెదపూడి :కాకినాడ జిల్లా, అనపర్తి నియోజకవర్గం, పెదపూడి మండలం, పెదపూడి లో "రైతన్నా..మీ కోసం" కార్యక్రమాన్ని కూటమి నాయకులు,రెవెన్యూ, అగ్రికల్చర్ అధికారులతో కలసి యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి శనివారం నిర్వహించారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పలు కార్యక్రమాలను రైతులకు వివరించి, రైతులు అందరూ రసాయన ఎరువులు మాని సేంద్రీయ ఎరువులు వాడి, పంట దిగుబడి పెంచుకొని ఆరోగ్యకరమైన పంటలు పండించి ప్రజలకు అందించాలన్నారు. ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు రైతుల%శీ%దరూ పాటు పడాలని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే అన్ని సౌకర్యాలను, పథకాలను స్వయంగా రైతుల ఇంటికి వెళ్ళి, కర పత్రాలను అందించి స్థానిక రైతులకు ఆయన వివరించారు.ఈ సందర్భంగా యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రానున్న ఐదు సంవత్సరాలలో రైతుని "రాజు"లా చూడాలనుకుంటున్నారో, ఆ విధంగా దానికి ఒక ఐదు సూత్రాలను ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. ఆ కార్యక్రమాలని రైతుల్లోకి తీసుకువెళ్లి రైతుల్లో చైతన్యాన్ని కలిగించి, అందరూ ఆ విధానాన్ని అనుసరిస్తూ ప్రభుత్వం రూపొందించిన యాప్ ను ప్రతి ఒక్కరి ఫోన్లో ఇన్స్టాల్ చేసి, సదరు అయిదు సూత్రాల యాప్ పై రైతులందరికి అవగాహన కలిగించాని సంకల్పించారన్నారు. రైతులలో ఈ యాప్ పట్ల మంచి ఆదరణ లభిస్తుందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రెండు విడతలు సూపర్ హిట్ అవటంతో, రైతులందరూ ఆనందంగా ఉండటం జరుగుతుందన్నారు. ప్రభుత్వం పెట్టిన ఐదు సూత్రాలను పాటిస్తే రైతులందరికీ మంచి భవిష్యత్తు ఉంటుందని, వాళ్ళ ఆదాయం బాగుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో పెదపూడి మండల రెవిన్యూ అధికారి సీతాపతి, మండల వ్యవసాయ అధికారి, పెదపూడి మండలం కూటమి నాయకులు, పెదపూడి గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వమిత్వ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ షణ్ముహన్ సగిలి.**



కాకినాడ, నవంబర్ 29 (నిజం ప్రతినిధి): జిల్లాలో జరుగుతున్న స్వమిత్వ సర్వే ప్రక్రియను వేగవంతం చేసి సకాలంలో సర్వే పూర్తిచేసేందుకు తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.స్వమిత్వ సర్వే పురోగతిపై శనివారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కాకినాడ తన క్యాంపు కార్యాలయం నుంచి సర్వే, రెవెన్యూ, పంచాయితీ అధికారులతో కలిసి అన్ని మండలాల తహశీల్దార్లు, మండల సర్వేర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలాలవారీగా గ్రౌండ్ ట్రూతింగ్, వెక్టరైజేషన్ ప్రక్రియ పురోగతిని జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలలో ఇంటి యాజమాన్య హక్కులను అందించడానికి భారత ప్రభుత్వం స్వమిత్వ పథకం ప్రారంభిం చిందన్నారు. ఈ పథకం కింద కాకినాడ జిల్లాలో 217 రెవిన్యూ గ్రామాలను గుర్తించడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు గ్రౌండ్ ట్రూతింగ్ 99 శాతం, వెక్టరైజేషన్ ప్రక్రియ 65 శాతం పూర్తి అయ్యాయిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సర్వే, రెవెన్యూ, పంచాయితీ అధికారులు.. క్షేత్రస్థాయిలోని మండల, గ్రామ సర్వేయర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లను సమన్వయం చేసుకొని రానున్న డిసెంబర్ 02 నాటికి వెక్టరైజేషన్ ప్రక్రియ తప్పనిసరిగా నూరు శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలలో మెరుగైన సాంకేతికతతో కూడిన సర్వే, మ్యాపింగ్ కోసం ఏర్పాటు చేసిన ఈ స్వమిత్వ పథకం పనులపై తక్కువ ప్రగతి కనబరిచిన మండలాల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సర్వే పనులు వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేసేందుకు తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. జూమ్ కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, కె.శ్రీరమణి, ఏడీ సర్వే కె.శ్రీనివాసరావు, అన్ని మండలాల తహశీల్దార్లు,

# న్యాయం కోసం కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తను సృష్టించిన మత్స్యకారులు




కాకినాడ, నవంబర్ 29 (నిజం ప్రతినిధి):తాళ్లరేవు మండలం చిన్నబొడ్డు వెంకటాయపాలెం గ్రామానికి చెందిన మత్స్యకార కుటుంబాలు తీవ్ర ఆవేదన, ఆగ్రహాలతో శనివారం సాయంత్రం వేళ ఒక్కసారిగా కలెక్టరేట్ ఆవరణలో ఉద్రిక్తత సృష్టించారు. భూవివాదంలో న్యాయం కోసం వెళ్లిన తమను ప్రశ్నించిన పాపానికి కొరంగి పోలీసు సిబ్బంది, ముఖ్యంగా అక్కడి ఎస్సై, విచక్షణారహితంగా మహిళలపై కూడా దాడి చేసారని బాధితులు కన్నీటి స్వరంతో వాపోయారు. న్యాయం కోసం వెళ్తే మాకే కేసులు, మాకే దెబ్బలు%ొ% మా మాట వినే పెద్దలు ఎవ్వరూ లేని మత్స్యకార మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.దాడి కారణంగా మానసికంగా కుంగిపోయిన బాధితులు ఆకస్మాత్తుగా ఆత్మహత్య యత్నానికి పాల్పడి ఉద్రిక్తతకు దారి తీసింది. భారీగా రోడ్డు మీద దూసుకొస్తున్న లారీల కిందకు దూకేందుకు ప్రయత్నించగా, అక్కడే విధులు నిర్వహిస్తున్న కలెక్టరేట్ ఔట్‌పోస్ట్ హెడ్ కానిస్టేబుల్ రమణ స్థానికుల సాయంతో అప్రమత్తమై వెంటనే వాహనాలను ఆపించడంతో పెద్ద ప్రమాదం తృటిలో తప్పింది. స్థానికులూ ముందుకు వచ్చి బాధితులను అడ్డుకోవడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. అన్యాయానికి కొమ్ముకాసిన విధంగా మారిన ఈ భూవివాదంలో ఒక వర్గం మాటే వింటున్నారని, మేము పేదవాళ్లం కాబట్టి మాకు న్యాయం లేదా? మా మహిళలను కూడా చూడకుండా కొడతారా?" అని మత్స్యకారులు ప్రశ్నించారు. తమపై పలు రోజులుగా జరుగుతున్న ఒత్తిడి, పోలీసుల అన్యాయ వైఖరి వల్లే తాము ఇలాంటి తీవ్ర నిర్ణయం తీసుకున్నామని వివరించారు.ఘటన తర్వాత అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.చిన్నబొడ్డు వెంకటాయపాలెం మత్స్యకారుల ఈ నాటకీయ ఆత్మహత్య యత్నంతో, భూవివాదం వెనుక ఉన్న పోలీసు వ్యవహారం, స్థానిక వర్గాల ఒత్తిడి మరోసారి చర్చనీయాంశం అయింది. న్యాయం కోసం వచ్చి ప్రాణాలు తీసుకోవాల్సిన స్థితికి వెళ్లడం ఆ గ్రామంలో నెలకొన్న ఉద్రిక్తతను స్పష్టంగా తెలియజేస్తోంది.

# చివరి రోజు జోరుగా నామినేషన్లు

**- సర్పంచ్ వార్డు మెంబర్ల అభ్యర్థులు భారీ ర్యాలీతో నామినేషన్లు**



ఆత్మకూర్(ఎం) నవంబర్ 29(నిజం చెపుతాం) పల్లెర్ల గ్రామ రాఘవాపురం లింగరాజుపల్లి గ్రామ సర్పంచ్ వార్డు అభ్యర్థులు భారీ ర్యాలీతో పల్లెర్ల గ్రామంలో నామినేషన్ల స్వీకారణ కేంద్రం లో అభ్యర్థులు నామినేషన్లు వేశారు లింగరాజుపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎర్ర లింగారెడ్డి, బీజేపీ బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి ఎర్ర సోమిరెడ్డి పల్లెర్ల సిపిఐ బీజేపీ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి తండ మంజుల నర్సింహా గౌడ్ సీపీఎం బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి నోముల వెంకటమ్మ మల్లయ్య గౌడ్ రాఘవాపురం బిఆర్ఎస్ అభ్యర్థి ఎరుకుల యెతిశ్వర్ గౌడ్ భారీ బైక్ ర్యాలీ కోలాటం డప్పు చప్పులతో నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమం లో వివిధ పార్టీల నాయకులు యూత్ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులు అయూబ్ మహమ్మద్‌కు కొత్తగూడలో ఘన స్వాగతం

కొత్తగూడ మండల రిపోర్టర్ నవంబర్ 29(నిజం న్యూస్) వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులు మరియు కొత్తగూడ ముద్దుబిడ్డ అయిన అయూబ్ మహమ్మద్ తొలిసారి కొత్తగూడకు వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని మండల కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ కార్యాలయం వద్ద అయూబ్ మహమ్మద్‌కు సత్కారం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి, కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, మాజీ జడ్పీటీసీ కారోజు రమేష్, జిల్లా సీనియర్ నాయకులు వీరనేని వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బానోత్ విజయ రూప్సింగ్, మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్, అలాగే సీనియర్ నాయకులు కర్ర జనార్దన్ రెడ్డి, రాజం సారంగం, గుమ్మడి సమ్మయ్య, వజ్జ వెంకట లక్ష్మీ సురేందర్, నోముల ప్రశాంత్ యాదవ్,



రమేశ్, చొప్పరి కుమార్, రంజిత్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా అయూబ్ మహమ్మద్ బాధ్యతలు స్వీకరించడం పార్టీ బలోపేతానికి దోహదం చేస్తుందని, రాబోయే రోజుల్లో పార్టీ కార్యకలాపాలను మరింత చురుకుగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని నాయకులు వెల్లడించారు.

# నామినేషన్లు దాఖలు చేసిన సిపిఐ బలపరిచిన అభ్యర్థులు



**- ముడుపుగల్, మరియు దామ్య తండా సర్పంచ్ స్థానాలకు సిపిఐ బలపరిచిన అభ్యర్థుల నామినేషన్ దాఖలు, వార్డులకు సైతం నామినేషన్లు**
**- ముడుపుగల్ లో నామినేషన్ ర్యాలీ**
**- సిపిఐ అభ్యర్థులను గెలిపించండి బి విజయ సారధి**

మహబూబాద్, 29,నవంబర్, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్) మండలంలోని ముడుపుగల్ దామ్య తండ గ్రామపంచాయతీ సర్పంచ్ లుగా మరియు అయోధ్య ముడుపుగల్ దామ్య తండా వార్డులకు సైతం నేడు నామినేషన్ వేయడం జరిగింది అనంతరం ముడుపుగల్ లో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ మండలంలో పోటీ చేస్తున్న సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని కోరారు ముఖ్యంగా ముడుపుగల్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా తండా సందీప్ మరియు దామ్య తండా సర్పంచ్ గా బానోత్ లింగ్య నాయక్ లలో భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా ప్రజలను కోరారు ల



తోపాటు ముడుపుగల్ అయోధ్య ధాన్యముడుపుగల్ అయోధ్య ధామ్య తండా తండా వార్డు మెంబర్లుగా సిపిఐ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని వార్డు మెంబర్లను కూడా గెలిపించాల్సిందిగా కోరారు నాటి తెలంగాణ ఉద్యమం మానుకోట జిల్లా ఉద్యమం ఈ ప్రాంతంలో దొరల పాలనకు వ్యతిరేకంగా పోరాడిన సిపిఐ నాటి నుండి నేటి వరకు ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని తెలిపారు ప్రశ్నించే గొంతుకులను చట్టసభల్లో గెలిపిస్తే ప్రజల పక్షాన నిలదీస్తామన్నారు గ్రామాలు అభివృద్ధి కోసం సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని విజయ సారధి విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి అజయ్ సారధి రెడ్డి సర్పంచ్ అభ్యర్థులు తండ సందీప్ బానోత్ లింగ్య నాయక్ వార్డుల అభ్యర్థులు తేజావత్ వినయ్ పొలగాని అరుణ్ తండా శ్రీనాథ్ బర్ల స్వరూప వీరన్న, బానోత్ సుమన్ మరియు కట్లోజు పాండురంగాచారి పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న మామిళ్ల సాంబలక్ష్మి వరిపల్లి వెంకన్న, మేక వీరన్న, ఎండీ. ఫాతిమ జలగం ప్రవీణ్ తండ మల్లయ్య పోలగాని శ్రీనివాస్ శ్యామ్ తేజ శ్రీనివాస్ తండ సతీష్ శేఖర్ తేజావత్ విజయ్ గురు స్వామి, పీర్నాక అప్పయ్య మంద శంకర్ ముదుసు రాణి వికాస్ గాదం శ్యాం ప్రసాద్ యాదవ్ గారా రవిచంద్రబోస్ శివ రవి బీదర్ రామచంద్రు వీరన్న కవిత సరిత వెంకటమ్మ ఎండి రఫీ యాకన్న కవిత సమ్మక్క నరేష్ రాజు హర్షం పద్మ గ్రామాల ప్రజలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పటిష్టవంతమైన బందోబస్త్ ఏర్పాటు

**- వేలేరు ఎస్ఐ సురేష్**

వేలేరు నవంబర్ 29(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలం ఎస్ఐ సురేష్, ధర్మసాగర్ సిఐ శ్రీధర్ వేలేరు మండలం స్థానిక సంస్థల ఎన్నికలలో నామినేషన్ వేయుటకు మండలంలోని అన్ని క్లస్టర్ తిరిగి ఎలక్షన్ అధికారులతో మాట్లాడి జనసమూహం ఎక్కువగా ఉండకుండా అల్లర్లు జరగకుండ చూడాలని పోలీస్ బందొబస్తు ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమంలో సిఐ శ్రీధర్, ఎస్ఐ సురేష్ పోలీస్ బృందం అధికారులు పాల్గొన్నారు.




# 700 సర్వే నెంబర్లు ఉన్న భూమిని లేఔట్ చేసి ఇల్లు లేని పేదలకు పంపిణీ చేయాలి







**- సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: నవంబర్ 29(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ కేంద్రంలోని 700 సర్వే నెంబర్లు ఉన్న 20 ఎకరాల సీలింగ్ భూమిని లేఅవుట్ చేసి ఇండ్లు లేని పేద వారికి భూమిని పంపిణీ చేయాలని సిపిఐఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు భట్టుపల్లి అనురాధ పాల్గొని మాట్లాడుతూ...700 సర్వే నెంబర్లు 2005 లో పట్టా సర్టిఫికెట్లు ఇచ్చిన 107 మంది లబ్ధిదారులకు నేటికీ తలం కేటాయించలేదని మూడు నెలల క్రితం లబ్ధిదారులతో ఇల్లు లేని నిరుపేదలతో కలిసి గుడిసెలు వేయడం జరిగిందని ఆ సందర్భంగా ఆర్డీవోతో చర్చలకు పిలిచి భూమిని సర్వే చేయించి నెల రోజులలో పంపిణీ చేయిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. సిపిఎం పోరాట ఫలితంగా భూమిని సర్వే చేయించి హద్దురాలు వేయించడం జరిగిందని ఇప్పుడు తక్షణమే భూమిని లేఅవుట్ చేసి పట్టా సర్టిఫికెట్లు ఉన్నవారికి అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని అలాగే ఇందిరమ్మ పథకం ద్వారా ఇంటి నిర్మాణం చేపట్టి ఇవ్వాలని డిఏఓ రాధకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. లే అవుట్ చేయని పక్షంలో అర్హులైన వారితో కలిసి లేఅవుట్ చేసి అక్కడే గుడిసెలు వేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ మాట్లాడుతూ...భూమిని సర్వే చేయించి నెల రోజులు గడుస్తున్న నేటికీ లేఅవుట్ చేయలేదని భువనగిరి పట్టణ కేంద్రంలోని ఎంతోమంది ఇల్లు లేని నిరుపేదలు ఉన్నారని తక్షణమే లేఅవుట్ చేసి భూమి ఇవ్వాలని అన్నాడు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బందెల ఎల్లయ్య,పట్టణ కమిటీ సభ్యులు వల్దాస్ అంజయ్య,దండుగిరి, కొత్త లక్ష్మయ్య,గుడిసె వాసుల పోరాట సంఘం నాయకులు పిట్టల శేఖర్,దొడ్డి శంకర్,ఇక్కుర్తి కళావతి,కన్నబోయిన అరుణ,నార కళమ్మ నారకలమ్మ,దేశపాక సుజాత,కన్నబోయిన కృష్ణవేణి,రంగాపురం స్రవంతి,సుజాత,ఎస్.కె.బేగం,దస్తగిరి ఖాన్,నల్లవెల్లి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# 18వ ఐక్య క్రిస్టమస్ పోస్టర్ ప్రారంభించిన పి.సి.పి.డబ్ల్యూ.ఏ క్రైస్తవ నాయకులు

పిఠాపురం కాంసెన్సీ (నిజం రిపోర్టర్) నవంబర్ 29 పిఠాపురం మండలం దొంతమూరు గ్రామంలో జరిగిన పిఠాపురం నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ ప్రత్యేక సమావేశం మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా ప్రాంతాల నుండి జిల్లా నాయకులు మరియు క్రైస్తవ నాయకులు హాజరయ్యారు. ఇందులో భాగముగా 2025 డిసెంబర్ 2 వ తారీఖు మంగళవారం పిఠాపురం పట్టణంలో జరిగే 18 వ ఐక్య క్రిస్టమస్ ఆరాధన కార్యక్రమం యొక్క పోస్టర్లను క్రైస్తవ నాయకులు అధ్యక్షులు రేవరెండ్ డా.సి.హెచ్. శ్యామ్ షన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా కె.ఎలిషా మాట్లాడుతూ పిఠాపురంలో జరుగుతున్న ఐక్య క్రిస్టమస్ ఆరాధన ఇది మనందరం ఐక్యతను తెలియజేసే గొప్ప పండుగ కనుక ఈ క్రిస్మస్ ఆరాధన ప్రతి గ్రామంలో నుండి ప్రతి సంఘములో నుండి అనేకమంది వచ్చి ఈ క్రిస్మస్ ఆరాధనలో క్రీస్తును ఆరాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం రెవ. విక్టర్ సామ్యూల్ మాట్లాడుతూ పిఠాపురం ,రథాలపేట , అంబేద్కర్ ఫంక్షన్ హాల్ నందు జరుగు



ఈ క్రిస్టమస్ ఆరాధనలో అపోస్తులు. పి.జాన్ లాజర్స్ ( రాక్ చర్చ్ ఆఫ్ ఇండియా,రాజమండ్రి ) వాక్య సందేశం అందిస్తారు కనుక ప్రతి ఒకరు వచ్చి ఈ క్రిస్టమస్ ఆరాధనలో పాల్గొన్ని దేవుని ఆశీర్వదాలు పొందుకోగలరని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ప్రముఖులు దైవజనులు క్రైస్తవ నాయకులు ఫెలోషిప్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన...

హ్యూమన్ రైట్స్ పౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ తెల్లూరి చిన్న యేసు తల్లాడ నవంబర్ 29 (నిజం చెప్తాం) ఈరోజు తెలంగాణ స్టేట్ ఖమ్మం జిల్లా సత్తుపల్లి కోర్టు జిల్లా జడ్జిస్ శ్రీనివాస్ ఎస్.కె కాసిం గోపాలరావు చేతుల మీద అంతర్జాతీయ మానవ హక్కుల బ్రోచర్లను వారి చేతుల మీద గా ఆవిష్కరించడం జరిగినది అదేవిధంగా జడ్జిస్తో కొన్ని ముఖ్యమైన విషయాలు కూడా చెప్పటం జరిగినది. ఈ యొక్క ఆవిష్కరణ కు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ తెల్లూరి చిన్న ఏసు ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ రాజేశ్వరి తదితరులు పాల్గొని యొక్క ఆవిష్కరణ విజయవంతం చేయడం జరిగినది నిజం న్యూస్ తల్లాడ

# పర్యావరణ పరిరక్షణలో గ్రీన్ భద్రాద్రి సేవలుఅభినందనీయం

**- డెక్కా నరసింహారావు, గగ్గూరి బాలకృష్ణ. టి.ఎన్. జి ఓ అధ్యక్ష కార్యదర్శులు**

భద్రాచలం నవంబర్ 29(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:స్థానిక టి. ఎన్. జి. ఓ కార్యాలయంలో గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో శనివారం మొక్కలు నాటడం జరిగింది. భద్రాచలం పట్టణంలో గత14సంవత్సరాలనుండి గ్రీన్ భద్రాద్రి చేస్తున్న కార్యక్రమాలు వెల కట్టలేనివని, పర్యావరణం కాపాడటానికి మనమందరం కృషి చేయాలని,విరివిగా మొక్కలు నాటి, కాలుష్యాన్ని తొలగించి, మంచి వాతావరణం కల్పించవలసిన భాద్యత ప్రతీ ఒక్కరిపై ఉందని, లేకపోతే భవిష్యత్ తరాలు మనల్ని క్షమించవని, ఈ సంవత్సరం గ్రీన్ భద్రాద్రి తొలి మహిళా అధ్యక్షురాలుశ్రీమతి చిట్టే లలిత భద్రాచలం పట్టణం లో విశేషం గా మొక్కలు నాటుతూ మంచి కార్యక్రమాలు చేస్తుండటం అభినందనీయం అని టి. ఎన్. జి. వో. అధ్యక్ష కార్యదర్శులు డెక్కా నరసింహారావు, గగ్గూరి బాలకృష్ణ




అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత, గ్రీన్ భద్రాద్రి పూర్వ అధ్యక్షులు గోళ్ళ భూపతిరావు,గౌతమి రామకృష్ణారెడ్డి, గాలి రామ్ మోహన్ రావు, గ్రీన్ భద్రాద్రి కో ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, టి. ఎన్. జి. వో. నాయకులు పడిగ నరసింహారావు ప్రమోద్ కుమార్ కిరణ్ శ్రీనివాస్ రామకృష్ణ సాదిక్ పాషా వెంకటేష్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవం కాబోతున్న కలకోట సర్పంచ్ పదవి!

బోనకల్ :నవంబర్ 29 నిజం చెపుతాం సరికొత్త రాజకీయ ఏకీకరణతో కలకోట పల్లెజనపదం సందడి చేసింది, నిర్మాణాత్మక రాజకీయ సేవా పరిచర్యకు, సుదీర్ఘ రాజకీయ అనుభవానికి, అభివృద్ధికి బాటలు వేసే నాయకత్వానికి, ప్రజా సమస్యల పరిష్కారంలో అనునిత్యం పాటుపడే కుటుంబానికి ఏకగ్రీవ రాజకీయ తీర్మానంతో సర్పంచ్ పదవిని ప్రజలు పట్టం కట్టారు, అధికారికంగా ప్రకటించకపోయినా ఆమె ఎన్నిక ఇక



లాంచనమే,అన్ని పార్టీల నాయకత్వాలు అంగీకరించి పైడిపల్లి అనితను సర్పంచ్ అభ్యర్థినిగా ప్రతి పాదించించి నామినేషన్ వేయించారు, శ్రమైక జీవన సౌందర్యములో కలిసి ఉంటే కలదు సుఖం అన్న సామెతను గ్రామ పెద్దలు రుజువు చేశారు,ఉప్పు నిప్పులా ఉండే రాజకీయ పార్టీలు విభేదాలకు తెరదించి ఆధునిక ప్రజాస్వామిక రాజకీయాలకు నాందిపలికి గ్రామ అభివృద్ధిలో మేము సహితం అంటూ మండలంలో కలకోట గ్రామాన్ని ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దారు,అభివృద్ధిలో అందరూ పార్టీలకతీతంగా కలిసి పనిచేయాలని సంకల్పించారు, శాంతి కాముకుడు పైడిపల్లి కిషోర్ కుమార్ నేతృత్వంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ క్యాడర్ బలంగా ఉంది, అయినప్పటికీ అందరిని కలుపుకొని పోవాలని సంకల్పంతొ పలు పార్టీ ల బాద్యులతో చర్చలు జరిపి ఏకగ్రీవం దిశగా ముందుకు వెళుతున్నారు,ఈయనకు అనేక మంది మంత్రులతో సన్నిహిత సంభందాలు ఉన్నవి ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క ప్రధాన అనుచరునిగా కొనసాగుతున్నారు, మధిర నియోజకవర్గ పిసిసి సభ్యులుగా రాజకీయ చాణిక్యుడుగా గుర్తింపు పొందిన అయన కలకోట గ్రామానికి చెందినవారు, త్వరలో రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పోస్ట్ కు ఈయన పేరు ప్రతిపాదనలో ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం, కిషోర్ కుమార్ సతీమణి పైడిపల్లి అనితను సర్పంచ్ గా ఏకగ్రీవతీర్మానముతొ పాటు ప్రధాన ప్రతిపక్షానికి ఉప సర్పంచ్ పదవిని ఇచ్చేటట్లు ఇరు పార్టీలు చర్చల ద్వారా పరస్పరం అంగీకరించారు,గతంలో ఎన్నడూ లేనట్లుగా గ్రామంలో ప్రశాంతత నెలకొంది,ఒకప్పుడు సమశ్యాత్మకమైన గ్రామమైన కలకోట నేడు పైడిపల్లి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో శాంతికాముక రాజకీయ విద్వేష రహిత గ్రామంగా అవతరించుటలో ఆయనతో గ్రామ పెద్దల చేసిన కృషి, గ్రామ అభివృద్ధికి అన్ని పార్టీలు తీసుకున్న సమిష్టి నిర్ణయం పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు..

# స్వయం ఉపాధి అవకాశాల కోసం మణుగూరులో వృత్తి విద్యా శిక్షణకు శ్రీకారం

**- సేవా సమితి అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు నవంబర్ 29 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం: మహిళల స్వావలంబన, ఆర్థిక ప్రగతి, జీవన ప్రమాణాల పెరుగుదల దృష్ట్యా మణుగూరు ఏరియా సేవా సమితి ఆధ్వర్యంలో టైలరింగ్ మరియు జ్యూట్ బ్యాగ్ తయారీ వంటి వృత్తి విద్యా కోర్సులకు ఉచిత శిక్షణ తరగతులు శనివారం నాడు పి.వి. కాలనీ లోని సింగరేణి సేవా సమితి భవన్లో ప్రారంభించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని సేవా సమితి అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్ మరియు డిజిఎం (పర్సనల్) %ఢ% అధికార ప్రతినిధి ఎస్. రమేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా దుర్గం సుమతి రామచందర్ మాట్లాడుతూ%ౌ% "మహిళల సాధికారత కోసం సింగరేణి ఎల్లప్పుడూ ముందుంటోంది. కుటుంబాలలోనే కాక సమాజంలో కూడా మహిళలు ఆర్థికంగా బలపడేలా చేయడానికి వృత్తి విద్య కీలక సాధనం. 2002 నుండి మణుగూరు ఏరియాలో చేపట్టిన పలు శిక్షణ కార్యక్రమాల ద్వారా అనేక మంది మహిళలు ఇళ్లలోనే ఆదాయ వనరులు సృష్టించుకుని స్వయం ఉపాధిలో విజయవంతంగా నిలుస్తున్నారు" అని తెలిపారు. కొత్త శిక్షణా కోర్సుల్లో చేరిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చిన్న యూనిట్లు, స్వయం ఉపాధి కేంద్రాలు స్థాపించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. శిక్షణ పూర్తిచేసిన తర్వాత హైదరాబాద్ ఖాదీ గ్రామోద్యోగ మహావిద్యాలయం అందించే సర్టిఫికెట్లు భవిష్యత్ ఉపాధి అవకాశాలకు దోహదం చేస్తాయని వివరించారు.ఈ కార్యక్రమంలో డిజిఎం (పర్సనల్) ఎస్. రమేశ్, యెల్లందు లేడీస్ క్లబ్ సభ్యులు, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, సేవా సెక్రటరీ షాకీరా, సేవా సభ్యులు, శిక్షణ పొందుతున్న మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామ మందిరం అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో డాక్టర్ డి ఓం ప్రకాష్ గారికి ఘనంగా సన్మానం

సంగారెడ్డి నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 29( నిజం చెబుతాం ) నారాయణఖేడ్ పట్టణం శ్రీరామ మందిరం అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు ఇటీవల గౌరవ డాక్టరేట్ పొందిన డాక్టర్ డి ఓం ప్రకాష్ గారికి అయ్యప్ప స్వాములు అందరూ కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో గురుస్వామి శివానంద్ గురుస్వామి గారు మాట్లాడుతూ ఓం ప్రకాష్ స్వామి గారు అంటేనే ఎల్లప్పుడు సేవలలో ముందుండే స్వామి గారు అనునిత్యం ప్రజల కోసం ఆలోచించే మంచి వ్యక్తిత్వం గల స్వామి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో గురుస్వామి శివానంద్ గురుస్వామి, సునీల్ గురు స్వామి, మల్లు పటేల్ గురుస్వామి, పాండు గురు స్వామి, అర్థం రమేష్ గురుస్వామి, మోహన్ లాల్ గురు స్వామి, ప్రశాంత్ లాల్ గురు



స్వామి, దత్తు గురుస్వామి, చెన్ను పటేల్ స్వామి,రవి స్వామి, నగేష్ స్వామి,ప్రకాష్ ఆచార్య స్వామి, సురేష్ స్వామి, మదన్ స్వామి, నవీన్ స్వామి మరియు శ్రీరామ మందరా అయ్యప్ప సేవ సమితి స్వాములు అందరూ స్వాములు పాల్గొన్నారు

# మొహమ్మద్ అల్లావుద్దీన్ పటేల్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం

శేరిలింగంపల్లి, నవంబర్ 29 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ 104 డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మొహమ్మద్ అల్లావుద్దీన్ పటేల్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి శాసన సభ్యులు మాధవరం కృష్ణారావు తో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, సీనియర్ నాయకులు మాధవరాం రంగారావు, మాజీ చందానగర్ కార్పొరేటర్ నవతా రెడ్డి, చందానగర్ డివిజన్ ప్. శ్రీకాంత్, సంగారెడ్డి, వల్లా హరీష్, బాబు మోహన్ మల్లేశ్, రమేష్ గౌడ్, ఎర్రబెల్లి సతీష్, వివేకాందనగర్ భాస్కరరావు, రోజా, గోపరాజు శ్రీనివాస్, జమీర్, కె.ఎన్. రాములు, మల్లేష్ ముదిరాజ్, స్వామినాథ్, వెంకటరెడ్డి, సోమనాథ్, శ్రీకాంత్ యాదవ్, సాయి నందన్ ముదిరాజ్, వాకిటి శంకర్, శివాజీ, రాజు చారి, రాంబాబు, శ్రీశైలం యాదవ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు చేతుల "ఫారెస్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియా" పద్మశ్రీ జాదవ్ పయెంగ్ కి అరుదైన గౌరవం.





సోమాజిగూడ, నవంబర్ 29(నిజం చెప్తాం): సుచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం హైటెక్ సిటీ, శిల్పారామం లోని మౌంటైన్ హైట్స్ లో 'సంకల్ప్ దివాస్' కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యాపారవేత్త లయన్ డాక్టర్ వై. కిరణ్ తన బర్త్ డే పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నవంబర్ 28న సంకల్ప దివాస్ ను నిర్వహిస్తూ వస్తున్నారు. లయన్ డాక్టర్ వై. కిరణ్ సమాజ సేవ చేయడంతో పాటు.. సమాజానికి సేవ చేస్తున్న ప్రముఖులని గుర్తించి, వారిని సత్కరిస్తూ వస్తున్నాడు. గత ఇరవై యేళ్లుగా ప్రతి ఏడాది గొప్ప వాళ్లను సత్కరిస్తూ వస్తున్నాడు. వారిలో అన్నా హజారే, కిరణ్ బేడీ, సుందర్‌లాల్ బహుగుణ, సందీప్ పాండే, జోకిన్ అర్పుతం, మేరీ కోమ్ వంటి ఎందరో ప్రముఖులు ఉన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు మాట్లాడుతూ... ఈ కార్యక్రమానికి హాజరు కావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. కిరణ్ లాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారని ఆయన జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. పద్మశ్రీ జాదవ్ పాయెంగ్ ఆయనకు ప్రకృతి, పర్యావరణం అంటే ప్రాణం.. జీవరాశి మనుగడ, పర్యావరణ పరిరక్షణ కోసం 42 ఏళ్లుగా మొక్కలు నాటుతూనే ఉన్నారు. వందలాది ఎకరాల్లో అటవీ ప్రాంతాన్ని సొంతంగా స్థాపించారు.. అందుకే.. ఆయన్ను ఫారెస్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియా అని పిలుస్తారు. ఆయన సేవలను గుర్తించిన సుచిరిండియా ఫౌండేషన్.. 'సంకల్ప కిరణ్' పురస్కారంతో సత్కరించింది. ఆ పర్యావరణ ప్రేమికుడు ఎవరంటే.. అస్సాంకు చెందిన పద్మశ్రీ జాదవ్ పాయెంగ్.. 1979లో మొదలైన ఆయన సేవలు.. వీరితో పాటు సామాజిక సేవ వారికి సంకల్ప్ సేవా పురస్కార్ తో బాలాజీ తారిణి తెలంగాణ వెదర్ మ్యాన్, మిస్టర్ ఖ్వాజా మొయినుద్దీన్ సామాజిక కార్యకర్త, నవాబ్స్ కిచెన్, సి. ప్రవీణ్ కుమార్ యాదవ్, పోలిన చంద్ర శేఖర్ వ్యవస్థాపకుడు - వీ అర్ ఫౌండేషన్ సత్కరించారు. పద్మశ్రీ జాదవ్ పాయెంగ్ మాట్లాడుతూ... ఈ పురస్కారం పొందటం గౌరవంగా భావిస్తున్నానన్నారు. కిరణ్ చాలా గొప్ప వ్యక్తి. ఆయన చేసే గొప్ప సేవా కార్యక్రమాల గురించి చాలా వింటుంటాను. అలాంటి వ్యక్తితో వేదికను పంచుకోవడం గొప్పగా ఉందన్నారు. కిరణ్ ని కలవకముందే, అతని గొప్పతనం గురించి ఎంతో విన్నాను. ఈ ప్రత్యేక పిల్లలు రియల్ హీరోలు. వారితో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషకంగా ఉందన్నారు.

# నూతన ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేత

**- రంగారెడ్డి జిల్లా రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్...**

మాడ్గుల నవంబర్ 29 (నిజం చెపుతాం) ఇటీవల నిర్వహించిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో గెలుపొందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను రంగారెడ్డి జిల్లా రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జింకల భాస్కర్ శనివారం హైదరాబాదులో ఆయన నివాసంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాండి పెంటయ్యతో కలిసి ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను శాలతో సత్కరించి పుష్పగుచ్చ అందజేసి శుభాకాంక్షలు



తెలిపారు.ఈ కార్యక్రమంలో తదితరులు ఉన్నారు.

# విజయవంతంగా అఖిల భారత యాదవ మహాసభ

శేరిలింగంపల్లి, నవంబర్ 29 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి అఖండ మెజారిటీతో శాసనసభ్యుడిగా ఎన్నికై యాదవ జాతికి గౌరవ కిరీటం చేర్చిన వల్లాల నవీన్ యాదవ్ కొరకు నిర్వహించిన సన్మాన మహోత్సవానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపి అనిల్ కుమార్ యాదవ్, చిన్న శ్రీశైలం యాదవ్, ఆర్ లక్ష్మణ్ యాదవ్, రవీందర్ యాదవ్, గొర్ల యశ్వంత్ రాజ్ యాదవ్, గడ్డం రవి యాదవ్, పాములేటి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# నాలా ఆక్రమణపై ఫిర్యాదులు చేసిన పట్టించుకోని అధికారులు..







**- శ్రీ చైతన్య కళాశాల బరితెగింపు వెనుక 'మతలబు' ఏమిటి? నాళాల ఆక్రమణ తో జలమయం అవుతున్న కాలనీ ప్రజల గోడు పట్టదా..**

శేరిలింగంపల్లి, నవంబర్ 29 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మదినగూడ ప్రాంతంలో ఐదు ప్రధాన చెరువులను కలిపే అత్యంత కీలకమైన గొలుసుకట్టు నాలా ఆక్రమణ పెను సంచలనం సృష్టిస్తోంది. స్థానిక శ్రీ చైతన్య కళాశాల యాజమాన్యం ఎలాంటి అనుమతులు లేకుండానే, పట్టపగలు ఈ జీవనాలా రూపురేఖలు మార్చివేసి, దారి మళ్లించి, శాశ్వత బాక్స్ డ్రైన్‌ను నిర్మించినా, అడ్డుకోవాల్సిన ప్రభుత్వ మూడు శాఖల అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారూ అంతే కాకుండానాలా కబ్జాపై స్థానికుల ఫిర్యాదు మేరకు ఇరిగేషన్ శాఖ అధికారులు నవంబర్ 14, 2025న తనిఖీ నిర్వహించి, శ్రీ చైతన్య యాజమాన్యం నాలాను ఆక్రమించి, మట్టి వ్యర్థాలతో పూడ్చివేసినట్లు ధృవీకరించారు. దీనిపై ఇరిగేషన్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నవంబర్ 15న తక్షణ చర్యల కోసం జీహెచ్ఎంసీ సర్కిల్ 21 డిప్యూటీ కమిషనర్ మరియు శేరిలింగంపల్లి మండల తహసీల్దార్‌కు అధికారిక లేఖలు అందజేశారు.లేఖలో ఆక్రమణలపై సంబంధిత పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మండల తహసిల్దార్ ని కోరడం జరిగిందని నాలాలో వ్యర్థాలు వేయడాన్ని నిలిపివేసి, అక్రమ నిర్మాణాలను తొలగించడానికి సర్కిల్ 21 డిప్యూటీ కమిషనర్ కు లేఖ రాసిన ఇరిగేషన్ అధికారులు ఈ ఆదేశాలన్నీ లోకాయుక్త ఇచ్చిన ఆదేశాల మేరకు తప్పనిసరని ఇరిగేషన్ అధికారులు స్పష్టం చేశారు.కబ్జా పై అధికారుల పాత్ర కొట్టొచ్చినట్లు ఉంది అని తేట తెల్లం అవుతుంది. కొన్ని సంవత్సరాలుగా క్రీడా మైదానం కోసం పనులు మొదలుపెట్టిన యాజమాన్యం, నాలాను లోలోపల కబ్జా చేసి, దాని దారి మార్చి, బాక్స్ డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేసిన విషయం స్థానిక అధికారులకు తెలియకుండా ఉందా అని స్థానికులు సూటిగా ప్రశ్నిస్తున్నారు.ప్రభుత్వం ఒక పక్క చెరువులు, నాళాలను ఆక్రమణల కి గురి కాకుండా హైడ్రా ను ఏర్పాటు చేసి అద్భుతమైన ఫలితాలను చూపిస్తుంటే, అధికారుల పని తీరు ఇలా ఉందని అన్నారు. అధికారులు ఇకనైనా జాప్యం విడనాడి, లోకాయుక్త ఆదేశాల మేరకు తక్షణమే నాలా ఆక్రమణపై కఠిన చర్యలు తీసుకోవాలని, నాలాను పూర్వస్థితికి తీసుకురావాలని స్థానిక కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. ప్రకృతి వినాశనానికి కారకులైన కబ్జాదారులపై, వారికి వంత పాడిన అధికారులపై కేసులు నమోదు చేయాలని వారు కోరుతున్నారు.

# తెలంగాణ భవన్‌లో నిర్వహించిన లి"దీక్షా దివస్"





**-బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్.**

శేరిలింగంపల్లి, నవంబర్ 29 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ సీనియర్ నాయకులు దీక్షా దివస్ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామన్న (కేటీఆర్) తో కలిశి హాజరైన శేరిలింగంపల్లి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ముఖ్య నాయకులు... తెలంగాణ ఉద్యమం, కేసీఆర్ దీక్ష, 2001 నుంచి 2009 వరకు జరిగిన ఉద్యమం... స్వరాష్ట్ర సాధన, గెలుపు, పదేళ్ల సంక్షేమంపై చిత్ర ప్రదర్శన, ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు... కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో ఉద్యమ నేత బాపు కేసీఆర్ ప్రాణాలను పణంగా పెట్టి దీక్ష దివాస్ చేపట్టడంతో ాఅప్పటి యూపీఏ ప్రభుత్వం దిగివచ్చి ప్రత్యేక తెలంగాణను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం జరిగింది.. కేసీఆర్ దీక్ష దివస్ త్యాగ ఫలమే ఈనాటి తెలంగాణ...తెలంగాణ చరిత్ర గతిని మార్చిన ఉద్యమనేత బాపు కేసీఆర్ ని ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అవిశ్రాంతంగా పోరాటం చేసి తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అలుపెరగని పోరాటం చేశారు.... ఈ దీక్ష దివస్ తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమైన రోజు తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధికి తెలంగాణకు రక్షణ కేసీఆర్ ఏ ఆనాటి గొప్ప దీక్ష దివస్ రోజుని స్ఫూర్తిగా తీసుకుని రాబోయే రోజుల్లో 420 హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కంకణం కట్టుకొని మళ్ళీ మరో తెలంగాణ ఉద్యమం తరహా ఉద్యమించి మళ్ళీ బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకు వద్దాం... బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఉద్యమంపై డాక్యుమెంటరీ ప్రదర్శన... ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకలు కె.ఎన్. రాములు, మల్లేష్ ముదిరాజ్, స్వామినాథ్, కొండకల శ్రీనివాస్, సోమనాథ, సురేష్ యాదవ్, గంగాధర్ గౌడ్, మున్నా, వాకిటి శంకర్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, శ్రీకాంత్ యాదవ్, రాజు చారి, శ్రీశైలం యాదవ్, ఇతర కార్యకర్తలు మరియు రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన ఉద్యమ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# కొండారెడ్డి పల్లిలో పల్లె బ్రదర్స్ నామినేషన్ ర్యాలీ సందడి

కేశంపేట నవంబర్ 29(నిజం చెపుతాం) కొండారెడ్డి పల్లి గ్రామ సర్పంచి నామినేషన్ కోసం పల్లె బ్రదర్స్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. గ్రామంలో సందడి నెలకొన్న ఈ ర్యాలీ పండుగ శోభను తలపించింది. డప్పులు, జెండాలు, నినాదాలతో గ్రామ యువత ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు.ఈ కార్యక్రమంలో కొండారెడ్డి పల్లి గ్రామధ్యక్షుడు త్రిప్పిచెట్టి సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె ఆనంద్, పల్లె బాలేశ్వర్, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొని పల్లె బ్రదర్స్‌కు తమ పూర్తి మద్దతు ప్రకటించారు.గ్రామ అభివృద్ధి, శుభ్రత, రహదారుల పురోగతి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై



పల్లె బ్రదర్స్ తమ కట్టుబాటును ఈ సందర్భంగా వెల్లడించారు. గ్రామ ప్రజల విశ్వాసం, ఐక్యతే తమ బలం అని గ్రామస్తులు మూకుమ్మడిగా తెలిపారు.

# రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా ఢిల్లీ వరల్డ్ హైస్కూల్ వార్షికోత్సవం

**- ముఖ్య అతిథిగా హాజరైన 16వ జిల్లా అదనపు జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్. స్వాతి రెడ్డి**

**- ఎస్. స్వాతి రెడ్డిని ఘనంగా సన్మానించిన స్కూల్ యాజమాన్యం**

**- కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం అధ్యాపకులు మరియు విద్యార్థులు**



షాద్ నగర్ నవంబర్ 29 (నిజం చెపుతాం)బీ రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్లో ఢిల్లీ వరల్డ్ హైస్కూల్ వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి. ఢిల్లీ వరల్డ్ హైస్కూల్ వార్షికోత్సవ సందర్భంగా ఆహ్వానాన్ని అందుకొని వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా 16వ అదనపు జిల్లా జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డి హాజరయ్యారు. వార్షికోత్సవానికి హాజరైన న్యాయమూర్తి ఎస్. స్వాతి రెడ్డి ని పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించి సత్కరించింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన 16వ అదనపు జిల్లా జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్. స్వాతి రెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించిన అనంతరం ఢిల్లీ వరల్డ్ హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మరియు అధ్యాపకులకు, అక్కడకు విచ్చేసిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు పిల్లల రక్షణ చట్టం, బాల్యవివాహాల చట్టం, మరియు సీనియర్ సిటిజన్ ల చట్టంపై న్యాయ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు న్యాయమూర్తి ఎస్ స్వాతి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు....

# ముగిసిన నామినేషన్ల ప్రక్రియ









**- 26 పంచాయతీలు 232 వార్డులు...**
**- ఎన్నికల బూతులను పరిశీలించిన.. తాహసిల్దార్.. సిఐ రాజు వర్మ**

చర్ల నవంబర్ 29 (నిజం చెపుతాం) పంచాయతీ ఎన్నికల నగరా ప్రభుత్వం ప్రకటించింది భద్రాచలం నియోజకవర్గం లో మొదటి విడత 11వ తేదీన ఎన్నికలు జరపాలని ఎన్ని కలఅధికారి ప్రకటించడంతో డిసెంబరు 11న ఎలక్షన్ జరగవలసి ఉంది దీంతో 27 తేదీ నుండి 29 వరకు చివరి రోజు కావడంతో వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు తమ అభ్యర్థుల నామినేషన్లు వేసేందుకు అంగు ఆర్భాటంగా పార్టీల నాయకులు కార్యకర్తలు నామినేషన్ బూతుల వద్ద కు తరలివచ్చారు. మండలంలోని ఎన్నికల బూతులను తహసిల్దార్ ఎం శ్రీనివాస్. ఎన్నికల రాజు వర్మ ఎస్సై. నర్సిరెడ్డి. సిబ్బందితో అటవీ ప్రాంతం ఎన్నికల భూతలను పరిశీలించారు నామినేషన్ల భూతల వద్ద ఎలాంటి గొడవలు తలెత్తకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రక్రియ సాఎన్నికల ప్రక్రియ సాయంత్రం ఐదు గంటలకు ముగియవలసి ఉండగా నామినేషన్లు వేయవలసిన అభ్యర్థులు క్యూలో ఉండటంతో ఏడు గంటల వరకు నామినేషన్లు తీసుకొన్నారు.

చర్ల మేజర్ గ్రామపంచాయతీ ఉమ్మడి కాంగ్రెస్. సిపిఐ. సర్పంచ్ అభ్యర్థిగా పూజారి సామ్రాజ్యం.. బిఆర్ఎస్. సిపిఎం ఉమ్మడి అభ్యర్థిగా సోయం కృష్ణవేణి.. బిజెపి సర్పంచ్ అభ్యర్థిగా ఎట్టి ఆమని. బీఎస్పీ సర్పంచ్ అభ్యర్థిగా. గుర్రాల దుర్గ భవాని. ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా నర్సవేణి. నామినేషన్లు దాఖలు చేశారు కేశవపురం పంచాయతీ మూడ వవార్డు మెంబర్ గా గుంపెనగూడెం యాదవ సంఘం ఏకగ్రీవంగా బంటు శ్యామలను ఎన్నుకొన్నారు. 26 పంచాయితీల్లో నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది.



# 83 బొగ్గు ఉత్పత్తి సాధించిన మణుగూరు ఏరియా

**-జిఎం దుర్గం రామచందర్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: మణుగూరు, నవంబర్ 29 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం: మణుగూరు ఏరియాలో నవంబర్ నెలలో మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి అనుగుణంగా 83 శాతం సాధించినట్టు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ వెల్లడించారు. జనరల్ మేనేజర్ కార్యాలయంలో పత్రికా సమావేశంలో ఉత్పత్తి వివరాలను వెల్లడించారు బొగ్గు ఉత్పత్తి వివరాలునవంబర్ లక్ష్యం: 10 లక్షలు 58 వేల 500 టన్నులు సాధన: 8 లక్షలు 81 వేల 433 టన్నులు (83%ఏప్రిల్ 1 నుంచి నవంబర్ 29 వరకు లక్ష్యం: 72 లక్షలు 69 వేల 500 టన్నులుసాధన: 68 లక్షలు 21 వేల 358 టన్నులు (94%) బొగ్గు రవాణా వివరాలు నవంబర్ రవాణా: 8 లక్షలు 32 వేల 631 టన్నులు ఏప్రిల్ 1%-%నవంబర్ 29 రవాణా: 66 లక్షలు 75 వేల 963 టన్నులు ఓవర్ బర్డెన్ (భూమి తొలగింపు) లక్ష్యం: 15 లక్షల క్యూబిక్ మీటర్లు సాధన: 13 లక్షల 47 వేల క్యూబిక్ మీటర్లు (90%) ఉత్పత్తి సింగరేణి జిఎం దుర్గం రామచందర్ మీడియా సమావేశంలో వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఏజెంట్ కొండాపురం వేణు మాధవ్, ఏజిఎం (ఐఈడి) చి. రాంబాబు, డిజిఎం (పర్సనల్) ఎస్. రమేష్, డివిజనల్ వైద్య అధికారి జ్యోతిర్మయి, భద్రతాధికారి కే. శ్రీనివాస్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి కల్లేపల్లి స్వప్నా, డివిజనల్ ఇంజినీరు ప్రవీణ్, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుందాం

**- ప్రతీస్తానం నుంచి నామినేషన్లు దాఖలు చేయండి**
**- ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టండి**
**- నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి**
**- సర్దుబాట్లు, పొత్తులపై చర్చలు జరుగుతున్నాయి**
**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**
**- నాలుగు మండలాల ముఖ్యకార్యకర్తల సమావేశంలో దిశా, నిర్ధేశం చేసిన కూనంనేని**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: కొత్తగూడెం నవంబర్ 29(నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నియోజకవర్గంలో రెండో, మూడోదఫా జరగనున్న సర్పంచ్, వార్డుసభ్యుల ఎన్నికలలో సమిష్టి కృషితో సర్పంచి స్థానాలను కైవసం చేసుకోవడానికి సిపిఐ శ్రేణులు సమాయత్తం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, కొత్తగూడెం టౌన్ల ముఖ్య కార్యకర్తలతో జరిగిన సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశా, నిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ సిట్టింగ్ స్థానాలను పదిలం చేసుకోవడంతోపాటు మరిన్ని స్థానాలు గెలుసుకునేందుకు కృషి చేయాలని, పార్టీ బలోపేతానికి, విజయానికి ప్రతీ కార్యకర్త ప్రజాక్షేత్రానికి పరిమితంకావాలన్నారు. ప్రతీ స్థానం నుంచి పార్టీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయాలి అని ఆదేశించారు. నామినేషన్ దాఖలు చేసిన వెంటనే ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టాలని కార్యకర్తలకు సూచించారు. నియోజకవర్గంలో మనం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, అందించిన సంక్షేమపథకాలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు.ఎన్నికల సందర్భంగా ఇతర పార్టీలతో సర్దుబాట్లు, పొత్తులపై చర్చలు తుదిదశకు చేరుకున్నాయని, బలమున్న ప్రతీచోటా పోటీచేసేందుకు సిద్ధం కావాలని కూనంనేని తెలిపారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, జి వీరాస్వామి, భూక్యా దస్రు తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాసంగా జిల్లాలో దివ్యాంగుల క్రీడా పోటీలు





**- జెండా ఊపి ప్రారంభించిన**
**- జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లెనినా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ కొత్తగూడెం నవంబర్ 29 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో భాగంగా దివ్యాంగులకు జిల్లా స్థాయి ఆటల పోటీలు ప్రగతి మైదానం కొత్తగూడెం నందు జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లెనినా జెండా ఊపి, బెలూన్లు ఎగురవేసి ప్రారంభించారు. దివ్యాంగులు అందరితో సమానంగా అన్ని క్రీడలలో రాణించాలని, జిల్లా నుండి రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో ఆటల పోటీల్లో రాణించాలని, అందుకు అనుగుణంగా ప్రభుత్వము జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక శిక్షణ ఇస్తారని, దివ్యాంగులు ప్రతిరోజూ ఆటలు ఆడడం ద్వారా వారిలో మానసికొల్లాసంతో పాటు శారీరక సామర్థ్యం, ఆత్మ స్థైర్యం పెరుగుతుందని, దివ్యాంగులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారని కొనియాడారు.షాట్ పుట్ లో సందీప్, అనిత, అఖిల్, సాయి కౌశిక్, రవి, జావెలిన్ త్రో లో రవి, సావిత్రి, అఖిల్, మోక్షిత్, రన్నింగ్ లో సందీప్, అనిత, అఖిల్, నాగరాజు, హేమంత్ చౌదరి, క్యారమ్ బోర్డు లో శైలు, సందీప్, ప్రవీణ్, రాజు ప్రథమ స్థానంలో గెలుపొందారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మ శ్రీ, పి.ఈ.టి.లు నరేష్, మంగీలాల్, మదన్, బావ్ సింగ్, జిల్లా దివ్యాంగుల సంఘాల నాయకులు సతీష్, నయీం, ప్రవీణ్, రాజేందర్, ముజాహిద్దీన్, దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలల నిర్వాహకులు ప్రసాద్, అరుణ, నాగలక్ష్మి, గౌతమి, సుబ్బ లక్ష్మీ, కార్యాలయ సిబ్బంది వర ప్రసాద్, నాగేశ్వర రావు, నరేష్, ప్రవీణ్, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# చారిత్రాత్మక వేడుకకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**
**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ కొత్తగూడెం నవంబర్ 29 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: చారిత్రాత్మక వేడుకకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 2న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి 'డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ' ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి చేపట్టాల్సిన చర్యలపై శనివారం యూనివర్సిటీ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రతిష్టాత్మకంగా, ఎలాంటి లోపాలూ లేకుండా నిర్వహించేందుకు ప్రతి శాఖ అత్యంత సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 2న మధ్యాహ్నం 2 గంటలకు ఐడిఓసి కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన హెలిపాడ్‌లో హెలికాప్టర్ ల్యాండింగ్ ఉంటుందని, హెలిపాడ్ పరిసరాల్లో గ్రీన్ రూమ్ వాహనం, భద్రతా చర్యలు, పరిశుభ్రత వంటి అంశాలను కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. స్టేట్ చాంబర్ వద్ద కూడా పరిశుభ్రతను నిర్ధారించి సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ శిలాఫలకం వద్దకు చేరుకునే వివిఐపీల రవాణా కోసం మినీ బస్సులు ఏర్పాటు చేసి, ఈ ప్రక్రియను పాల్వంచ తాసిల్దార్ పర్యవేక్షించాలని ఆదేశించారు. శిలాఫలకం వద్ద పూల అలంకరణ, గ్రీన్ మ్యాట్ ఏర్పాట్లు, వీఐపీల ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు ఉండేలా మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవంలో భాగంగా నిర్వహించాల్సిన పూజా కార్యక్రమాల ఏర్పాట్లపై కళాశాల ప్రిన్సిపాల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సింగరేణి మైనింగ్ కాలేజ్ ఏర్పాటుతో ప్రారంభమైన ఈ విద్యాసంస్థ డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీగా అభివృద్ధి చెందే వరకు జరిగిన చారిత్రాత్మక ఘట్టాలను ప్రతిబింబించేలా ప్రత్యేక ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాట్లు కూడా ప్రిన్సిపాల్ పర్యవేక్షణలో జరగాలని తెలిపారు. వీఐపీల స్వాగతం మరియు సన్మాన కార్యక్రమాల్లో పాల్గొనబోయే విద్యార్థులు, ప్రొఫెసర్లు ముందుగానే ఖరారుచేయాలని సూచించారు. మిషన్ భగీరథ అధికారులు సభా ప్రాంగణం, గ్యాలరీలలో తాగునీటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ శాఖ జనరేటర్లు మరియు నిరంతర విద్యుత్ సరఫరా ఏర్పాట్లను కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ సూచించారు. సభకు హాజరయ్యే ప్రజలు మరియు విద్యార్థుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక సర్వీసులు నడపాలని సూచించారు. ఇంటర్ కళాశాల, ఐటీఐ, పాలిటెక్నిక్, అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు సభలో విచ్చేలా రవాణా శాఖ అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు భోజన సదుపాయం మహిళా సంఘాల సభ్యుల సమీకరణ పర్యవేక్షించాల్సిందిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనను ఆదేశించారు. సభా ప్రాంగణం వద్ద పుట్టగొడుగుల పెంపకం, సోలార్ డ్రైయర్, లైవ్లీహుడ్ ప్రాజెక్టులకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.ముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన అనుమతులు రేపటి కల్లానే పూర్తిచేయాలని, డిసెంబర్ 1 నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని కలెక్టర్ సంబంధిత శాఖలను ఆదేశించారు. ప్రోటోకాల్ అమలు, వీఐపి ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పర్యవేక్షణలో వ్యవహరించాలని సూచించారు. సమీక్ష అనంతరం కలెక్టర్, ఎస్పీ, అధికారులు కలిసి శిలాఫలకం పరిసరాలు, సభా ప్రాంగణం, వేదిక, రవాణా మార్గాల ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించి, తగిన సూచనలు జారీ చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ అభివృద్ధికి ముఖ్యమంత్రి పర్యటన ఓ కీలక మైలురాయిగా నిలుస్తుందని, ఈ పర్యటనను ఘనవిజయవంతం చేయడానికి శాఖలు సమిష్టిగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ , రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకుగాను భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి కార్యక్రమం మొత్తం ప్రోటోకాల్‌కు పూర్తిస్థాయిలో అనుగుణంగా సాగేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని విభాగాల సమన్వయంతో బలమైన భద్రతా ప్రణాళికను సిద్ధం చేసిందని పేర్కొన్నారు. సీఎం కాన్వాయ్ ఆగే ప్రతి స్థలం, మార్గమధ్య ప్రాంతాలు, సభా ప్రాంగణం, శిలాఫలకం వద్ద ఏర్పాటు చేసిన వేదికల వద్ద సిబ్బందిని తగిన బందోబస్తుతో మోహరించామని వివరించారు.అలాగే వీఐపీల రాకపోకలకు సంబంధించిన ప్రత్యేక వాహన పాసులు, వాహనాల నిల్వ, ప్రవేశ నియంత్రణ, గేటు నిర్వహణ వంటి అంశాలను ఖచ్చితమైన పరిశీలనతో అమలు చేయనున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సమయంలో ఎటువంటి అంతరాయం కలగకుండా ఇంటెలిజెన్స్ వింగ్, ట్రాఫిక్ వింగ్, లా అండ్ ఆర్డర్ విభాగాలు పరస్పరం సమన్వయంతో పని చేయనున్నాయని చెప్పారు. సభకు భారీగా వచ్చే ప్రజలను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ డైవర్షన్లు, పార్కింగ్ ఏర్పాట్లు ముందుగానే ప్రణాళిక చేసినట్టు తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవో మధు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఏన్కూర్ గురుకుల పాఠశాలలో క్రీడా పోటీలు



నిజం న్యూస్ నవంబర్29 (వైరానియోజకవర్గ రిపోర్టర్ రాము)ఏన్కూరు.... కేంద్ర ప్రభుత్వ పీఎంశ్రీ కింద ఏన్కూరు గురుకుల విద్యాలయం లో శనివారం ఒక్కరోజు పాఠశాల స్థాయి క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఉత్సాహంగా సాగాయి. ఐదో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు సుమారు 600 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు.ఈ క్రీడా పోటీలను ప్రిన్సిపాల్ వేము రాజు, మాజీ ప్రిన్సిపాల్ తుడి శ్రీనివాస్ రెడ్డి, ఏటీపీ శ్రీనివాస్ ప్రారంభించారు. విద్యార్థులకు కబడ్డీ,ఖో ఖో, వాలీబాల్, షటిల్, రన్నింగ్, లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్ తదితర క్రీడల్లో పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

# జననేతకు జన్మదిన శుభాకాంక్షలు

**- రంగారెడ్డి జిల్లా రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్...**



మాడ్గుల నవంబర్ 29 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రానికి చెందిన స్వయంభు శివాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు,మండల అభివృద్ధి ప్రదాత,రాష్ట్ర అభ్యుదయ ఫౌండేషన్ చైర్మన్ సూది పద్మా రెడ్డి జన్మదినం సందర్భంగా రంగారెడ్డి జిల్లా రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జింకల భాస్కర్ హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి జ్ఞాపికను అందజేశారు.

# నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్.



నాగారం నవంబర్ 29. నిజం చెపుతాం నాగారం మండల కేంద్రంలో నీ నామినేషన్ కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సందర్శించి నామినేషన్ ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నిబంధనల మేరకు నామినేషన్స్ వేయాలని అన్నారు. నామినేషన్ ప్రక్రియ వేగవంతంగా సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నామినేషన్స్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని సూచించారు. ఆయన వెంట ఎమ్మార్వో హరి కిషోర్ శర్మ ఎంపీడీవో బీమ్ సింగ్ ఆర్ఐ బాబా ఎంపీఓ సుమలత తదితరులు ఉన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

### - సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు



హుజూర్ నగర్ నవంబర్ 29 నిజం చెపుతాం న్యూస్పిలుపునిచ్చారు హుజూర్నగర్: శనివారం మండల కేంద్రంలో అమరవీరుల స్మారక భవనంలో మండల కమిటీ సమావేశానికి విచ్చేసి మాట్లాడుతున్న నాగారపు పాండు ప్రజల కోసం ప్రజా సమస్యల కోసం నిరంతరం అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పట్ల అంకితభావంతో పనిచేసే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కల్పించిన వారు అవుతారని అన్నారు ఇండ్లు ఇండస్థలలు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర బోనస్ చెల్లించాలని వ్యవసాయ సీజన్లో రైతులకు కావలసిన ఎరువులన్నీ సొసైటీల ద్వారా అందుబాటులో నుంచి విపత్తులు ఏర్పడినప్పుడు నష్టపోయినటువంటి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని గ్రామాలలో ప్రజల మధ్య సోదరి ఐక్యభావం ఏర్పడాలని గ్రామాల అభివృద్ధి జరగాలని గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం ఆర్టీసి బస్సులను గ్రామంలోకి వచ్చే విధంగా వీటితోపాటు ప్రజల సౌకర్యాలు కొరకు నిరంతరం పోరాటం చేసే సిపిఎం పార్టీ అభ్యర్థులను ఆదరించాలని ప్రజలను కోరినారు ఉపాధి హామీ ఉన్న ప్రతివారికి సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని రోజువారి కూలి 700 రూపాయలు ఇవ్వాలని ప్రతి గ్రామంలో ప్రభుత్వ వైద్యశాలలు మరియు పశువుల వైద్యశాలలు ప్రజలకు అందుబాటులో ఉంచాలని ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసే సిపిఎం పార్టీ అభ్యర్థులను ఆదరించి గెలిపించవలసిందిగా కోరినారు వాతావరణం పరిస్థితులకు అధిక వర్షాలకు పంటలు నష్టాలు వాటిల్లినప్పుడు రైతులకు రైతు భరోసా కల్పించే పంటల భీమా పథకాన్ని ప్రభుత్వమే భీమా చెల్లించి నష్టపోయిన సమయంలో సాగులో ఉన్న రైతులకు వెంటనే అందేటట్లు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం మండల కార్యదర్శి పోసనబోయిన ,హుస్సేన్ మండల కమిటీ సభ్యులు తంగెళ్ల .వెంకట చంద్ర పిన్నపరెడ్డి .వెంకటరెడ్డి చందాల. బిక్షం షేక్ .ఖాసిం సిద్దుల. వెంకటయ్య ఎల్లంశెట్టి. వీరస్వామి మాదూరి. నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల పరిశీలన



గరిడేపల్లి నవంబర్ 29 (నిజం చెపుతాం) రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని గరిడేపల్లి మండల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను అధికారులు పరిశీలించారు. తాసిల్దార్ స్రవంతి, ఎంపీడీవో సరోజ, ఎస్సై చలికంటి నరేష్ బృందంతో కలిసి ప్రతి కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు కేంద్రాల్లో నీటి సౌకర్యం, విద్యుత్, మరుగుదొడ్లు, ర్యాంపులు, భద్రతా ఏర్పాటులు వంటి మౌలిక వసతులపై సమగ్రంగా ఆరా తీశారు. ఎన్నికల రోజున ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే, సున్నితమైన మరియు అత్యంత సున్నితమైన కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి అదనపు భద్రతా బలగాల మోహరింపుపై ఎస్సై నరేష్ సూచనలు ఇచ్చారు. రానున్న ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు ముందస్తుగా చేయాలని అధికారులు తెలిపారు.

# ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### - మద్యం అమ్మకాలపై నిఘా
### - బెల్ట్ షాపులు నిర్వహిస్తే కేసులు నమోదు
### - ఎస్ ఐ చలి కంటి నరేష్



గరిడేపల్లి నవంబర్ 29 (నిజం చెపుతాం) మండల పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్న నేపథ్యంలో చట్టవిరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహించడం, అనధికారిక మద్యం విక్రయాలు జరపడం పూర్తిగా నిషేధించబడిందని గరిడేపల్లి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ చలి కంటి నరేష్ తెలిపారు. శనివారం రోజు వారు మాట్లాడుతూ అధికారికంగా ఉన్న మద్యం షాపులు కూడా నిర్ణయించిన సమయాల్లో మాత్రమే పనిచేయాలని, ఎన్నికల ప్రక్రియపై ఎలాంటి ప్రభావం చూపేలా అక్రమంగా మద్యం సరఫరా లేదా పంపిణీ చేయకూడదని ఆయన స్పష్టం చేశారు. గ్రామాలు, వాడలు, కాలనీలు, ప్రధాన రహదారులపై ప్రత్యేక నిఘా టీంలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ పెంచినట్లు తెలిపారు. ఎవరైనా వ్యతిరేకంగా వ్యవహరిస్తూ బెల్ట్ షాపులు నిర్వహించడం, గోప్యంగా మద్యం అమ్మడం, నిల్వ ఉంచడం వంటి ప్రయత్నాలు చేస్తే వారిపై చట్టరీత్యా తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ప్రజల్లో శాంతి భద్రతను నిలబెట్టడం కోసం పోలీసులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. నియమాలను అందరూ గౌరవించాలని, చట్టవిరుద్ధ కార్యకలాపాలు గమనించిన వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# నూతన డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలసిన బిజెపి నాయకులు



కోదాడ, నవంబర్ 29 ( నిజం చెపుతాం ) కోదాడ నూతన %ఞూా% గా బాధ్యతలు చేపట్టిన %=% శ్రీనివాస్ రెడ్డి శనివారం డిఎస్పి కార్యాలయంలో బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శాంతిభద్రతలు పరిరక్షణలో అందరూ పాల్గొనాలి, యువత దేశానికి స్ఫూర్తి గా నిలవాలని గంజాయి,డ్రగ్స్ కు దూరంగా యువత ఉండాలని తెలిపారు.భారత దేశ అభివృద్ధి పాత్రలో యువత స్ఫూర్తి దాయకంగా ఉండాలి ప్రపంచంలో ఆర్థిక వ్యవస్థలో భారతదేశం మూడో స్థానానికి వచ్చినది ముందు భవిష్యత్తులో ఆర్థిక వ్యవస్థలో ప్రపంచంలో భారతదేశం ప్రథమ స్థానంలో నిలవాలంటే భారతదేశ యువత స్ఫూర్తి అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా సేవాపక్ష కో కన్వీనర్ జిల్లా జనార్ధన్ రావు , బిజెపి సీనియర్ నాయకులు స్వామి నాగేశ్వరావు , కోదాడ పట్టణ సేవా పక్షం దళిత మోర్చా నాయకులు వంగాల పిచ్చయ్య , కోదాడ మహిళా మోర్చా సేవా పక్షం కో కన్వీనర్ దేవునూరి లక్ష్మీ , బొగ్గవరపు శ్రీదేవి, బిజెపి సీనియర్ నాయకులు, కొదుమూరి ఈశ్వర , ఏనుగుల ఏలేశ్వరావు,కుక్క డప్పు వెంకటేశులు ,మిట్టపల్లి శ్రీనివాసరావు గారు తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా డి.పిని నాయకులు సెలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు.

# ఫణిగిరి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ఎర్ర సావిత్రి యాదగిరి



నాగారం నవంబర్ 29. నిజం చెపుతాం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ఎర్ర సావిత్రి యాదగిరిగ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆశీర్వదించి సర్పంచిగా గెలిపిస్తే గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామానికి సేవ చేయాలనే సంకల్పంతో పోటీ చేయడానికి ముందుకు వచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రామిరెడ్డి, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

### - సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పారేపల్లి శేఖర్రావు



నేరేడుచర్ల, నవంబర్ 29/నిజం చెపుతాం న్యూస్:డిసెంబర్ 17వ తారీఖు నాడు జరుగు గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు కోరారు శనివారం నేరేడుచర్ల మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి జరగాలంటే నీతిగా నిజాయితీగా ప్రజల కోసం పని చేసే అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు రానున్న పంచాయతీ ఎన్నికల్లో మద్యానికి డబ్బుకు లొంగకుండా నీతిగా నిజాయితీగా ప్రజలకు అందుబాటులో ఉండే సిపిఎం అభ్యర్థులని సర్పంచులుగా వార్డు మెంబర్లుగా గెలిపించాలని ఎన్నికల్లో యువత కీలక పాత్ర పోషించాలని కుల మతాలకు అతీతంగా పనిచేసే వారిని గెలిపించాలని కోరారు బిజెపికి వ్యతిరేకంగా లౌకిక శక్తులను కలుపుకొని ఎన్నికల్లో ముందుకు వెళ్లాలని అన్నారు నేరేడుచర్ల మండలంలో సిపిఎం పార్టీ బలమైన పార్టీగా ఉండి గతంలో ఎంపీటీసీలుగా సర్పంచులుగా గ్రామాల్లో సిపిఎం అభ్యర్థులు గెలిచి గ్రామ అభివృద్ధికి నిజాయితీగా పనిచేశారని అన్నారు రానున్న ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులని గెలిపించాలి అన్నారు ఈ సమావేశానికి అల్వాల శ్రీధర్ అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్ సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను మండల కమిటీ సభ్యులు మర్రి నాగేశ్వరరావు కట్ట మధు బాబు బుడిగ ధనుంజయ సిరికొండ శ్రీను మచ్చ సోమయ్య బొప్పని రాణమ్మ పాలకూరి రాములమ్మ జానకి రాములు మడుపు దేవయ్య ఆరే వెంకటయ్య సైదులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ





### - పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో.

నేరేడుచర్ల, నవంబర్ 29/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల పట్టణంలోని అయ్యప్ప స్వాముల అందరికీ శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలోవారిస్వగృహంలోఅయ్యప్పపూజనిర్వహించారు.అయ్యప్ప స్వాములు శివ స్వాములు ఆంజనేయ స్వాములు ఈ పూజకు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం స్వాములు మధ్యాహ్న అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చిన్నపల్లి శ్రీను, ఐల శ్రీను గురుస్వామిలచే పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ చేసిన అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ రిటైర్మెంట్ ఉద్యోగులకు పుట్టినరోజు వేడుకలు శాలవాలతో ఘన సన్మానం



నేరేడుచర్ల, నవంబర్ 29/నిజం చెపుతాం న్యూస్: పెన్షనర్స్ భవనము నందు చింతకుంట్ల పూర్ణచంద్రరెడ్డి అధ్యక్షతన ప్రభుత్వ రిటైర్మెంట్ ఉద్యోగస్తులకు పుట్టినరోజు వేడుకలు పెన్షనర్ బిల్డింగ్ లో శాలవాలాతో సన్మానం డి ప్రభావతి, వి ఝాన్సీలక్ష్మి గారలకు పూల మాలలి, శాలవంతో ఘనంగా పుట్టిన రోజు వేడుకలు నిర్వహించనైనది. ఇట్టి కార్యక్రమంలో అక్యజల వారు మాట్లాడుతు కేంద్ర ప్రుభుత్యం ప్ర వేశ పెట్టిన వారిరు –న్ పెన్షన్ రూల్స్ వలన పెనవర్యు నష్ట పోయే. –కృతి. రాష్ట్ర ప్రభుత్యం పెన్షనర్ను విషయంలో రావల్సిన, యివ్వవల్సిన బకాయిల విషయంలో శీతకన్ను దహిస్తుంది కావున వెంటనే బకాయిలు యివ్వవలసింది గా కోరవైనది. ఈకార్యక్రమం మసత్యనారాయణ, ఆ బుద్ధారెడ్డి, సి హేచౌ. పరచుదురాచ్చ, బి సుందరయ్య, జీ. రామస్వామి, ఎం వెంకటేశ్వర్లు ఎ. లక్ష్మారెడ్డి, వై లక్ష్మికాంతమ్మ, డి. థెరిస్సా మొదలగు వారు పాల్గొన్నారు.

# నిమ్స్ ఆసుపత్రిలో రవీందర్‌ను పరామర్శించిన మాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

### - త్వరగా కోలుకుని తిరిగి విధుల్లో చేరాలని ఆకాంక్ష



నవంబర్ 29 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)ఆంధ్రజ్యోతి నిర్మల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్, మోకాలి చిప్ప శస్త్రచికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చేరిన విషయం తెలుసుకున్నమాజీ మంత్రి అలోల్ల ఇంద్రకరణ్ రెడ్డి నిమ్స్ ఆసుపత్రిని సందర్శించి రవీందర్‌ను పరామర్శించారు. రవీందర్ ఆరోగ్య పరిస్థితి, శస్త్రచికిత్స వివరాల గురించి ఆసుపత్రి వైద్యులను, సిబ్బందిని, అడిగి తెలుసుకున్నారు. నిర్మల్ జిల్లాలో సీనియర్ జర్నలిస్టుగా, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడిగా రవీందర్ పాత్ర, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషిని కొనియాడారు.ఈ అయనమాట్లాడుతూ రవీందర్ త్వరగా కోలుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి విధుల్లో చేరాలని ఆకాంక్షించారు.

# బోథ్ పట్టణ నాయకులతో సమావేశమైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



నేరడిగొండ/ బోథ్ నవంబర్ 29(నిజం న్యూస్, ప్రతినిధి) బోథ్ పట్టణ కాంగ్రెస్ నాయకులతో స్థానిక ఎన్నికలపై సమావేశమై చర్చించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్ళాలని అందరూ సమన్వయంతో కలిసి బోథ్ పట్టణ సర్పంచ్ ను గెలిపించుకుందాం అని అన్నారు ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగా రెడ్డి, బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన భూక్య జాన్సన్ నాయక్

జన్నారం,నవంబర్ 29,(నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండలం దేవునిగూడా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త చొప్పదండి మనోహర్ వాళ్ళ నానమ్మ అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ గారు నేడు వారి నివాసానికి వెళ్లి పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు.వారి వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రం రాజారామ్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు సిటిమల భరత్ కుమార్,దేవునిగూడ మాజీ సర్పంచ్ గుర్రం గోపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు ఫజల్ ఖాన్,శ్రీనివాస్ రెడ్డి,యూత్ మండల అధ్యక్షులు పేరం శ్రీనివాస్,మాజీ కోఆప్షన్ సభ్యులు మున్వర్ అలీఖాన్,సోషల్ మీడియా జునుగురు గణేష్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# భీమన్న గుట్ట సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపడతాం





**- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నవంబర్ 29 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)నిర్మల్ పట్టణంలోని ఉన్న భీమన్న గుట్ట భూములను సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హామీ ఇచ్చారు శనివారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో నిర్మల్ ముదిరాజ్ సంఘం సభ్యులతో కలెక్టరేట్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విషయమై ఇప్పటికే ప్రభుత్వానికి నివేదికలు పంపినట్లు చెప్పారు ప్రభుత్వ ఆదేశాలు రాగానే ఆదేశాలను అనుసరించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు ప్రజలు ఎవరు ఈ విషయంపై ఎటువంటి ఆందోళన చెందవద్దని అన్నారు చేపట్టిన ఆందోళనలు విరమించాలని కోరారు ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాటకారి సాయన్న జిల్లా అధ్యక్షులు గణేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి యువజన సంఘం అధ్యక్షులు రాజేష్ ప్రధాన కార్యదర్శి చరణ్ ఉపాధ్యక్షులు అర్జున్ రాజ్ తదితరులు పాల్గొన్నారు కలెక్టర్ ఆదేశాలనుసారం ఆందోళనకారులను దీక్ష విరమింపజేసిన ఆర్డీఓ రత్న కళ్యాణి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు భీమన్న గుట్ట సమస్య పరిష్కారం కొరకు గత ఐదు రోజులుగా ఆందోళన చేస్తున్న వారితో ఆర్డీవో రత్న కళ్యాణి నిమ్మ రసాన్ని అందజేసి దీక్షను విరమింప చేశారు తమ ఆందోళనకు అర్థం చేసుకొని సమస్య పరిష్కారం కొరకు చొరవ తీసుకున్నందుకు జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్కు దీక్ష విరమింప చేసిన ఆర్డీఓ కు దీక్ష చేపట్టిన వారు కృతజ్ఞతలు తెలియజేశారు దీక్ష విరమింప చేసిన వారిలో ఆర్డీఓ వెంట తహసిల్దార్ రాజు ఉన్నారు

# 'దీక్ష దివస్' కార్యక్రమంలో పాల్గొన్న భూక్యా జాన్సన్ నాయక్

జన్నారం,నవంబర్ 29,(నిజం చెపుతాం న్యూస్)



నిర్మల్ జిల్లా కేంద్రంలోని కొండాపూర్‌లో గల జిల్లా పార్టీ కార్యాలయంలో 'దీక్ష దివస్'లో కార్యక్రమంలో ముధోల్,నిర్మల్,ఖానాపూర్ నియోజకవర్గాల సమన్వయకర్తలు నాయకులు, కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ పాల్గొన్నారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి తెలంగాణ సాధకులు బీఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిత్ర పటానికి పాలాభిషేకం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భూక్యా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ "కేసీఆర్ గొప్ప దీక్ష 'కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో' అన్న నినాదం వెనుక ఉన్న నిజమైన ఉద్యమశక్తి కారణంగానే ఈ రోజు మనకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం లభించింది" అన్నారు అప్పటి రాజకీయ పరిస్థితుల్లో ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టి చేపట్టిన కేసీఆర్ మహోన్నత దీక్షను ఎప్పటికీ మరువలేమని, ఆ త్యాగమే తెలంగాణ చరిత్రలో అక్షరాలా స్వర్ణాక్షరాల్లో నిలిచిపోయే ఘట్టమని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనకు మార్గం చూపిన ఈ 'దీక్ష దివస్' ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపే రోజు అని, ఈ స్ఫూర్తిని తరతరాలకు చేరవేసే బాధ్యత మనందరిది అని జాన్సన్ నాయక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా నియోజవర్గాల సమన్వయకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బలవంతపు చేరికాలు మానుకోవాలి



**- బీఆర్ఎస్ నాయకులను బలవంతంగా కాంగ్రెస్ లో చేర్చడం సరికాదు**

**- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

నేరడిగొండ నవంబర్ 29(నిజం న్యూస్, ప్రతినిధి ):ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని నాగ మల్యాల్ తాజా మాజీ సర్పంచ్ భీముడు, నారాయణ, గ్రామ పటేళ్లు గంగారాం, తోట గంగాధర్, గంగారాం లను ఈరోజు కాంగ్రెస్ పార్టీలో బలవంతంగా చేర్చారని మాజీ సర్పంచ్ భీముడు అన్నారు. మేము ఎల్లప్పుడూ బీఆర్ఎస్ పార్టీకి కట్టుబడే ఉంటామని తేల్చిచెప్పారు. మమ్మల్ని బలవంతంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పారని అన్నారు. ఈ సందర్భంగా చేరిన వారు తిరిగి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల ఓటమిని ఒప్పుకుంటూ బీఆర్ఎస్ పార్టీ తాజా మాజీ సర్పంచ్ లను పటేళ్లను బలవంతంగా కాంగ్రెస్ లో చేరికలు చేసుకుంటుందని అన్నారు. అధికారం ఉంది కదా అని మా నాయకులను బలవంతం చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, అనిల్ యాదవ్, రాథోడ్ సురేందర్, సోమేశ్, ఆత్మరాం, కైలాష్, ఇందల్, సంతోష్ తదితరులు ఉన్నారు.

# జిల్లాస్థాయి సైన్స్ సెమినార్‌లో కలమడుగు పాఠశాల విద్యార్థినికి ప్రథమ స్థానం

జన్నారం,నవంబర్ 29,(నిజం చెపుతాం న్యూస్)జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా నిర్వహించిన సైన్స్ సెమినార్ లో ప్లాస్టిక్ వాడకం తగ్గించడం అనే అంశంలో కలమడుగు ఉన్నత పాఠశాల కు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని మంతెన అభిజ్ఞ మొదటి స్థానంలో నిలిచింది.జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య గారి చేతుల మీదుగా బహుమతి పొందడం జరిగింది.ఈ సందర్భంగా జన్నారం మండల విద్యాధికారి ఎన్.విజయ్ కుమార్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రాజమౌళి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించిన విద్యార్థిని మంతెన అబిజ్ఞ ను మరియు గైడ్ టీచర్ ముల్కల్ల తిరుపతి అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో



ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ కంటి దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత కంటి మెగా వైద్య శిబిరం

నేరడిగొండ /ఆదిలాబాద్ నవంబర్ 29(నిజం న్యూస్, ప్రతినిధి ): ఆదిలాబాద్ పట్టణంలో గల గాంధీ కంటి దవాఖాన ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఉచిత కంటి మెగా వైద్య శిబిరం ఆదివారం 30/11/2025 రోజున సమయం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు వైద్యులు పరీక్షలు చేసి ఉచితంగానే మందులు అందజేయడం జరుగుతుందని, అదేవిధంగా కంటి నుండి నీరు కారుతున్న వారికి, షుగర్ వల్ల కంటి వ్యాధులతో ఇబ్బంది పడుతున్న వారికి, తలనొప్పి మెడ నొప్పులతో దీర్ఘకాలికంగా బాధపడుతున్న వారికి,ఇతర కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఇట్టి వైద్య శిబిరంలో చూయించుకున్న పేషెంట్స్ కి అందుబాటులో ఉన్న మందులను ఉచితంగా అందజేస్తారు. ఒకవేళ ఆపరేషన్ అవసరమైన వారికి ఆపరేషన్ లో 50% రాయితీ ఇవ్వబడుతుందని గాంధీ కంటి దవాఖాన హాస్పిటల్ మేనేజ్మెంట్




మహిపాల్ తెలియజేశారు. సంపాదించడానికి గాంధీ కంటి దవాఖాన మహేశ్వర థియేటర్ హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ ఎదురుగా సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9182614436 సంపాదించగలరు.

# పోలీస్ కిష్టయ్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలి

**- కిష్టయ్య సంస్మరణ దిన వర్ధంతి వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

**- ముదిరాజ్ మహాసభ నాయకులు**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: నవంబర్ 29(నిజం చెపుతాం)తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన ఆత్మ బలిదానంతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని ముదిరాజ్ మహాసభ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం భువనగిరి పట్టణంలో డిసెంబర్ 1న నిర్వహించే పోలీస్ కిష్టయ్య సంస్కరణ దిన వర్ధంతి వాల్ పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ నాయకులు పెంట నరసింహ,కొలుపుల హరినాథ్,ఇట్టబోయిన గోపాల్ లు మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ దీక్ష అరెస్టుతో ఎక్కడ తెలంగాణ రాకుండా పోతుందో అన్న ఆందోళనతో పోలీస్ కిష్టయ్య తన సర్వీస్ తుపాకితో కాల్చుకొని ఆత్మ బలిదానం చేసి ఉవ్వెత్తున ఉద్యమాన్ని ఎగసిపడేలా చేశాడని అన్నారు. ఆయన బలిదానంతో ఉద్యమంలో మరింత ఊపు వచ్చి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఎంతోమంది ఉద్యోమ బాట పట్టారని అన్నారు. డిసెంబర్ 1న గ్రామాల్లో మండల కేంద్రాల్లో జిల్లా కేంద్రాల్లో అమర స్తూపాల వద్ద పోలీస్ కిష్టయ్య సంస్మరణ దిన వర్ధంతిని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.పోలీస్ కిష్టయ్య విగ్రహాన్ని రాజధానిలోని ట్యాంక్‌బండ్ పై ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహాసభ నాయకులు కుక్కదుగు సోమయ్య,సాదు విజయ్,గొర్రెంకల శివశంకర్,ఎనబోయిన జహంగీర్,ఉడుత భాస్కర్,మాటూరి అశోక్,పిట్టల బాలరాజు,దిడ్డికది భగత్,కమ్మ వెంకటేష్,బోయిని బాలయ్య,షాగంటి నర్సింహ,గుర్రాల మల్లేష్,యాట కుమార్,మౌటం రవి,గుర్రాల శివ నాగేందర్,కనక బాలరాజు,పెంటబోయిన నాగరాజు,గుర్రాల శ్రీశైలం పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

జన్నారం,నవంబర్ 29,(నిజం చెపుతాం న్యూస్) బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ బిర్సంది సోమార్‌పేట్ మాజీ ఎంపీటీసీ సభ్యులు మరియు మాజీ నీటి సంఘం చైర్మన్ బండారి పుష్ప రవీందర్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి ఖండువ కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికిన బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ కొత్తగా చేరిన నాయకులను అభినందిస్తూ పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బండారి లక్ష్మీరాజం సహా పలువురు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు కూడా బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ప్రజా సమస్యల పరిష్కారంలో బీఆర్ఎస్ పార్టీ చూపుతున్న కట్టుబాటు,శ్రద్ధే తమ చేరికకు ప్రధాన కారణమని కొత్తగా చేరిన నాయకులు తెలిపారు.అవసర సమయంలో ప్రజలకు అండగా నిలుస్తున్న పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని భూక్యా జాన్సన్ నాయక్.ఈ సందర్భంగా పేర్కొన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు ఈ చేరికలు



మరింత బలాన్నిస్తాయని,గ్రామ%-%వార్డు స్థాయిలో పార్టీ బలోపేతం దిశగా పనిచేస్తామని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుర్కపల్లి మండల కేంద్రం లో సర్పంచ్ అభ్యర్థి గా డొంకేన రాజు గౌడ్ నామినేషన్.

తుర్కపల్లి, నవంబర్ 29(నిజం చెపుతాం) : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల భాగంలో డొంకెన రాజు గౌడ్ గ్రామంలోని రామాలయం నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకు స్థానిక ప్రజల మధ్య భారీ ర్యాలీ తో వచ్చి నామినేషన్ వేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ తుర్కపల్లి గ్రామానికి ప్రధాన సమస్య అయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కావచ్చు, ఇంకా సమస్యలు అని తీర్చుతూ గ్రామాన్ని అభివృద్ధి నడిపిస్తాను అని అన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన నాగమల్యాల్ మాజీ సర్పంచ్ - గ్రామస్తులు

**- అభివృద్ధిని చూసి కాంగ్రెస్ లో చేరుతున్నాం - నాగమల్యాల్ గ్రామస్తులు**



నేరడిగొండ నవంబర్ 29(నిజం న్యూస్, ప్రతినిధి )నేరడిగొండ మండలంలోని నాగమల్యాల్ గ్రామస్తులు , కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో ఈ రోజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారు మాట్లాడుతూ అభివృద్ధి చూసి కాంగ్రెస్ లో చేరుతున్నాం అని తెలిపారు. కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం అని అధికార పార్టీతో కలిసి మా ఊరును అభివృద్ధి పథంలో నడిపించుకుంటాం అని అన్నారు.ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ గత 10 సం.. నుండి ఎక్కడి వేసిన గొంగడి అక్కడే ఉందని , గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు నాగమల్యాల్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ లు భీముడు, నారాయణ, గ్రామపటేళ్లు గంగారాం,తోట గంగాధర్ గంగారాం, యువ నాయకులు మహేందర్. మండల అధ్యక్షులు ఆడే వసంతరావు రావు కుంటాల మాజీ సర్పంచ్ అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, బానోత్ వసంత్, జాదవ్ కపిల్ దేవ్,ఆడే రమేష్, వసంతరావు,ఎండి సద్దాం, మౌలానా,గజ్జల అశోక్,గట్టుఅశోక్, సంతోష్, దేవేందర్,లక్ష్మణ్,నాయకులు గ్రామస్తులు,మహిళలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మన సంస్కృతి తెలుగు హిందీ 2025-26 పోటీ పరీక్షలు

**- న్యూ విజన్ విద్యార్థుల ప్రతిభ**

నకిరేకల్ నవంబర్ 29( నిజం చెపుతాం) మన సంస్కృతి తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ వారు నిర్వహించు 2025-26 హిందీ తెలుగు ప్రతిభ పరీక్షల్లో తమ పాఠశాలకు చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థిని బెల్లి వర్షిని తెలుగు పరీక్ష విభాగంలో నల్గొండ జిల్లా 1వ ర్యాంక్ మరియు ఆరవ తరగతి విద్యార్థిని శ్రియ కుమారి హిందీ విభాగంలో జిల్లా రెండవ ర్యాంకు సాధించారని స్థానిక న్యూ విజన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి అశోక్ కుమార్ తెలియజేశా అలాగే అనేకమంది విద్యార్థులు ప్రశంసా పత్రాలను సాధించారని తెలియజేశారు రు జిల్లాస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులు డిసెంబర్ 14న జాతీయ సాంస్కృతిక విశ్వవిద్యాలయం లో జరగబోయే అవార్డుల ప్రధానోత్సవానికి తల్లిదండ్రులతో పాటు హాజరు కానున్నారని పోటీ పరీక్షలు ఇంచార్జి కే రంజిత్ రెడ్డి తెలియజేశారు ఆ కార్యక్రమంలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా నగదు జ్ఞాపకాలు ప్రశ్నిచాపత్రాలు అందజేస్తారన్నాడు జిల్లా స్థాయి ర్యాంకులను సాధించిన



విద్యార్థులను న్యూ విజ న్ పాఠశాల యజమాన్యం ఘనంగా సత్కరించారు తమ పాఠశాలలో జరిగే భాష నైపుణ్యత పరీక్షల వల్లనే ఇది సాధ్యమైందని పాఠశాల యజమాన్యం తెలియజేశారు

## చొల్లెడులో 4,7, వార్డు బిజెపి అభ్యర్థులుగా నామినేషన్

మునుగోడు నవంబర్ 28 (నిజం న్యూస్): మునుగోడు మండలం చొల్లేడు గ్రామానికి చెందిన బుడిగపాక రవి 4వ వార్డు అభ్యర్థిగా 7వ వార్డు అభ్యర్థిగా బిజెపి తరఫున నామినేషన్ పత్రం రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెంబల జానయ్య తదితరులు పాల్గొన్నారు...



## సేంద్రీయ సాగుకు పిలుపునిచ్చిన యువ నాయకుడు నల్లమిల్లి మనోజ్ రెడ్డి

**- ఇల్లపల్లిలో రైతన్న-మీ కోసం కార్యక్రమం**

బిక్కవోలు నవంబర్ 29(నిజం చెపుతాం న్యూస్)బిక్కవోలు మండలం ఇల్లపల్లి గ్రామంలో "రైతన్నా-మీ కోసం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యువ నాయకుడు నల్లమిల్లి మనోజ్ రెడ్డి పాల్గొని కూటమి నాయకులు, రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు,వ్యవసాయ పథకాలపై పూర్తి వివరాలు అందించారు.ఈ సందర్భంగా రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రీయ ఎరువులను వాడి ఆరోగ్యకరమైన పంటలు పండించాలనే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో రైతులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిస్తూ,రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అందిస్తున్న అన్ని సేవలు,సబ్సిడీలు,పథకాలను స్వయంగా ప్రతి రైతు ఇంటికి వెళ్లి



వివరించారు.అలాగే సంబంధిత కరపత్రాలను రైతులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండలం కూటమి నాయకులు,ఇల్లపల్లి గ్రామ కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజల కోసం ఎమ్మెల్యే -అనపర్తిలో గ్రీవెన్స్ కార్యక్రమం

అనపర్తి, నవంబర్ 29(నిజం చెపుతాం న్యూస్) తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకు అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.మంగళవారం (02-12-2025) ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అనపర్తి



మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే అధికారులతో కలిసి ప్రజలకు అందుబాటులో ఉంటారని.నియోజకవర్గంలోని నాలుగు మండలాల ప్రజలు సమస్యలను నేరుగా ఎమ్మెల్యేకి వివరించి పరిష్కారం పొందొచ్చని.ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కార్యాలయం తెలిపింది.

## బిజెపి అభ్యర్థిగా నామినేషన్ వేసిన మైదం విజయకుమార్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబరు 29, (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా, మండలంలోని, నడివాడ గ్రామపంచాయతీ బిజెపి సర్పంచ్ అభ్యర్థిగా మైదం విజయ్ కుమార్ నామినేషన్ వేశారు ఈ కార్యక్రమంలో నడివాడ బిజెపి గ్రామ పార్టీ అధ్యక్షులు కేదాస్ రాజశేఖర్, ఇరుముల సంధ్య, అద్దంకి భార్గవ్,పెదాల సంపత్, దేవరపల్లి రాజశేఖర్,నెల్లూరి సతీష్,రమేష్, నవీన్, వెంకన్న, మదర్ తదితరులు పాల్గొన్నారు.



## వెలికట్ట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు

తొర్రూరు నవంబర్ 29(నిజం చెప్పుతాం) స్థానిక ఎన్నికల వేళ తొర్రురు మండలంలోని వెలికట్టే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గ్రామ ప్రధాన కార్యదర్శి బంధు రవి,, మాజీ ప్రధాన కార్యదర్శి యకయ్య, మరియు సీనియర్ నాయకులు బంధు రాములు, బందు శ్రీను, సంపత్, జోగయ్య, మహేష్, సాగర్, తదితర బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి సమక్షంలో జరిగిన చేరిక కార్యక్రమంలో కొత్తగా చేరిన నాయకులకు కాంగ్రెస్ కండువాలు కప్పి తమ శ్రేణుల్లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా బంధు రవి, యకయ్య, తదితర నాయకులు మాట్లాడుతూ. ప్రజల అభ్యున్నతి, పల్లె సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధి పట్ల కాంగ్రెస్ పార్టీ చూపుతున్న కట్టుబాటు తమను ఆకట్టుకుందని తెలిపారు. ప్రాంతీయ అభివృద్ధి కోసం తమ సేవను కాంగ్రెస్ పార్టీ ద్వారా కొనసాగించనున్నట్లు ప్రకటించారు.టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి



మాట్లాడుతూ స్థానిక ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే దిశగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై చురుకుగా పనిచేయాలిని సూచించారు.కార్యక్రమంలో బోగా కమలాకర్, దేశ గాని బిక్షపతి, బందు వెంకన్న, కొమ్ము శ్రీను స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## వికాస్ పాఠశాలలో వెజిటేబుల్ కార్వింగ్ డే వేడుకలు

తొర్రూరు నవంబర్ 29 (నిజం చెప్పుతాం) పట్టణంలోని వికాస్ పాఠశాలలో శనివారం వెజిటేబుల్ కార్వింగ్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.విద్యార్థులు అనేక రకాల కూరగాయలను మొసలి, వినాయకుడు,పుట్టగొడుగులు,ఎడ్ల బండి, విమానం, పూల మొక్కలు ఎలుక, కుందేలు, ఫ్లవర్ బాస్కెట్ వివిధ రకాల పుష్పాలు వంటి అనేక ఆకృతులను తయారు చేసి ప్రదర్శించారు.ప్రదర్శించిన కూరగాయల యొక్క ప్రాముఖ్యత,వాటిలో ఉండే విటమిన్స్, మినరల్స్ ని చక్కగా వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులలో ఆరోగ్యకరమైన అంశాల పట్ల అవగాహన కల్పించడం, సృజనాత్మకతను వెలికి తీయడానికి మా పాఠశాలలో నిరంతర కార్యక్రమాలు నిర్వహించబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కేవీ రెడ్డి,శ్రీలత, ప్రిన్సిపాల్ వేణుమాధవ్, నాగరాజు,వైస్ ప్రిన్సిపల్ రాజు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ముగిసిన తొలివిడత పంచాయతీ నామినేషన్ల గడువు

హైదరాబాద్: తెలంగాణలో జరుగబోయే తొలివిడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ గడువు శనివారం ముగిసింది. నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 3న తుది గడువు ముగిస్తుందని, తొలి విడతలో 4,236 గ్రామపంచాయతీలు, 37,440 వార్డుల్లో ఎన్నికలు జరుగుతాయని రాష్ట్ర ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. రేపు నామినేషన్ల పరిశీలన, ఎల్లుండి అప్పీళ్ల స్వీకరణ, డిసెంబర్ 3న పోటీలో ఉన్న తుది అభ్యర్థుల జాబితాను అధికారులు వెల్లడిస్తారు. డిసెంబర్ 11న పోలింగ్, అదేరోజు ఓట్ల లెక్కింపు, ఉపసర్పంచ్ ఎన్నిక జరుగుతుంది. రేపట్నుంచి డిసెంబర్ 2 వరకు రెండో విడత ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ, అలాగే 4,333 పంచాయతీలు, 38,350 వార్డుల్లో రెండో విడత ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.డిసెంబర్ 11న మధ్యాహ్నం ఒంటిగంట వరకు తొలి విడత పోలింగ్ జరగనుంది. మధ్యాహ్నం తర్వాత ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడిస్తారు. రెండో విడత పంచాయతీ ఎన్నికల ప్రక్రియ రేపటి నుంచి ప్రారంభం కానుంది. డిసెంబర్ 2 వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. డిసెంబర్ 6న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తోంది.

## సేవా కార్యక్రమాలకు చేయూత నందించాలి



తొర్రూరు నవంబర్ 29 (నిజం చెప్పుతాం) సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూతనందించాలని లయన్స్ క్లబ్ జిఎల్ టి కోఆర్డినేటర్ డాక్టర్ వేలూరు శారద అన్నారు. సేవా తరుణి అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో శనివారం లయన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ వజినపల్లి దీప,అనిల్ కుమార్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా దంపతుల సహకారంతో డివిజన్ కేంద్రంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 130 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, స్కేలు పంపిణీ చేశారు.కస్తూర్బా పాఠశాలలో సాంస్కృతిక నృత్య ప్రదర్శన పొందుతున్న ఆరుగురు విద్యార్థినీలకు రూ. 6 వేల విలువగల పట్టు చీరలను పంపిణీ చేశారు. వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి తో కలిసి అన్న ప్రసాద వితరణ చేపట్టారు.లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు వినాయక ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో కస్తూరిబా గాంధీ పాఠశాలలో విద్యార్థినీల ఆరోగ్య పరీక్షల కోసం రూ.5 వేల విలువగల పరికరాలను అందజేశారు.ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ సేవా తరుణి ఆధ్వర్యంలో అద్భుతమైన సేవలను అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవిరెడ్డి నేతృత్వంలో కార్యవర్గ ప్రతినిధులంతా నిర్వహిస్తున్న తీరు ప్రశంసనీయమన్నారు. వివాహ వార్షికోత్సవం సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సేవాతరుని ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నామని, దానికి స్థానికులు చేయూతనందిస్తున్నారని తెలిపారు. ప్రజా సేవ చేసే వారికి స్థానికులు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ దామెర సరేష్, క్యాబినెట్ నెంబర్ డాక్టర్ నాగవాణి, కోశాధికారి వేముల మంజుల, ప్రతినిధులు తల్లాడ హీరదర్, బిజ్జాల సోమయ్య,రేవూరి శ్రీనివాస్, ధరావత్ విమల,రేణుక దేవి,చలువాది సత్యనారాయణ,అనుపమ వంశీ ఉ మారెడ్డి,వినయ్, మౌనిక, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్ఎ 19వ ప్రోవిన్స్ గేమ్స్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

హుజూర్నగర్ మండలం నవంబర్ 29
నిజం చెపుతాం న్యూస్ రూరల్

హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామములో గల ఆర్ సి ఎం స్కూల్ విద్యార్థులు 26 నుండి 28తేదీ వరకు జరిగిన సెంట్ జోసెఫ్ సీసీ రెడ్డి కాన్వెంట్లో 19వ సి ఎస్ ఏ గేమ్స్ లో ఆర్సిఎం స్కూల్ విద్యార్థులు కో కో లో బాలురు మరియు బాలికలు ప్రథమ బహుమతి గెలుచుకున్నారు కబడ్డీ క్రీడలు బాలుడు ద్వితీయ బహుమతి గెలుపు దినారు 100 మీటర్ రన్నింగ్ లో బాయ్స్ ప్రథమ బహుమతి అండ్ తృతీయ బహుమతి గెలుచుకున్నారు బాలికలు ప్రథమ బహుమతి గెలుచుకున్నారు 200 మీటర్స్ రన్నింగ్ లో బాయ్స్ ప్రథమ బహుమతి మరియు తృతీయ బహుమతి బాలికలు ప్రథమ బహుమతి గెలుచుకున్నారు రిలే 4ఇ100 రన్నింగ్ లో బాయ్స్ తృతీయ బహుమతి గెలుచుకున్నారు గెలుపొందిన విద్యార్థులకు కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతి



చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగినది బహుమతి గెలిచిన విద్యార్థులను ఆర్సిఎం స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు వాళ్లకి అభినందనలు తెలిపినారు ఈ కార్యక్రమంలో ఆర్ సి ఎం స్కూల్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు

## దివ్యాంగులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి





**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నవంబర్ 29 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)దివ్యాంగులకు అన్ని రంగాల్లో ప్రోత్సాహం అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు శనివారం సాయంత్రం పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని దివ్యాంగులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రోత్సాహకాన్ని అందిస్తూ సమాజంలో భాగంగా భాగస్వామ్యం చేయాలన్నారు గతంలో ఎంతో మంది దివ్యాంగులు పట్టుదలతో శ్రమించి వివిధ రంగాల్లో ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని గుర్తు చేశారు ఇటీవల అందరూ క్రికెట్ ప్రపంచ కప్ భారత్ జట్టు గెలుచుకుందని ఊదరించారు దివ్యాంగులంతా క్రీడలను తమ జీవితంలో భాగస్వామ్యం కోవాలని చెప్పారు క్రీడల వల్ల ఉల్లాసం కలుగుతుందని వివరించారు దివ్యాంగుల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని అన్నారు తప్పకుండా డి ఆర్ సి సమావేశంలో నిర్ణయించి సమస్యను తెలుసుకుంటూ తగు చర్యలు చేపడతామని తెలిపారు దివ్యాంగులు తమ నైపుణ్యాలు పెంచుకొని వివిధ రంగాల్లో ప్రగతి సాధించాలని సూచించారు దివ్యాంగుల పరుగు పందెపు పోటీలను జెండా ఊపి ప్రారంభించారు పోటీలలో దివ్యాంగులతో కలిసి చెస్ క్యారం బోర్డ్ ఆడారు ఈ కార్యక్రమంలో డీఈవో దర్శనము భోజన్న డివైస్ఓ శ్రీకాంత్ రెడ్డి డిపిఆర్ఓ విష్ణువర్ధన్ సంక్షేమ శాఖ అధికారులు ఇతర సిబ్బంది దివ్యాంగులు తదితరులు

## అంబర్‌పేట్‌లో సరస్వతి విద్యానికేతన్ విద్యాసంస్థల 40 ఏళ్ల వేడుకలు



అంబర్పేట్: నవంబర్ 29( నిజం చెపుతాం) అంబర్‌పేట్ న్యూ పటేల్‌నగర్‌లోని సరస్వతి విద్యానికేతన్ విద్యాసంస్థలు 40 సంవత్సరాల విద్యా ప్రయాణం పూర్తి చేసుకున్న సందర్భంగా, ఈరోజు రవీంద్రభారతిలో అంగరంగ వైభవంగా రవివార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ ప్రిన్సిపల్, అంబర్‌పేట్ మండల్ ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అంబర్‌పేట్ నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మరియు కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ం"విద్యతో పాటు విజ్ఞానం, సామాజిక బాధ్యత కూడా అత్యంత ముఖ్యమైనవి. విద్యార్థులను ఉన్నత స్థాయి అధికారులుగా తీర్చిదిద్దడంలో సరస్వతి విద్యానికేతన్ సంస్థ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ సేవలో రాజశేఖర్ రెడ్డి సార్ కృషి అభినందనీయం" అని అన్నారు.తదుపరి మాట్లాడుతూ కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ ం"విద్యతో పాటు క్రీడలు, కళా నైపుణ్యాలకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు, ఒక కుటుంబంలో ముగ్గురు ఆడపిల్లలు ఉన్నప్పుడు వారిలో ఒకరికి ఉచిత విద్య అందించడం వంటి సామాజిక బాధ్యత రాజశేఖర్ రెడ్డి ప్రత్యేకత" అని ప్రశంసించారు.కార్యక్రమంలో పలు విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, అలాగే బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, అంబర్‌పేట్ డివిజన్ అధికార ప్రతినిధిపాల్గొన్నారు మహేష్ ముదిరాజ్, ధరం, శ్రీనివాస్ గుప్తా, సంతోష్ చారి, వరుణ్ తదితరుల పాల్గొన్నారు